


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

సోమవారం 12 జనవరి 2026

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

పేజీలు - 08


## కమలాపురంలో రాజకీయ 'చైతన్య'ం



- సరికొత్త అభివృద్ధికి బాటలు
- తండ్రి గెలుపుకు బాటలు, తనయుడు అభివృద్ధి పై అడుగులు
- ఆరు మండలలోనూ తిరుగులేని శక్తిగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలు
- దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి
- అటు నరసింహారెడ్డి, ఇటు చైతన్య రెడ్డి
- మారుతున్న కమలాపురం రూపు రేఖలు

కడప జిల్లా కేంద్రం ఆనుకొని , కడపలో ఒక భాగంగా మారిపోయిన కమలాపురం నియోజకవర్గ రూపు రేఖలు రోజురోజుకి మారుతున్నాయి. 2024 ఎన్నికలలో ఇక్కడ తెలుగుదేశం జెండా ఎగర వేసి, ఎన్నో ఏళ్లుగా తండ్రి వేసిన గెలుపు బాటలలో తనయుడు నడిచి, నా తండ్రి యొక్క ఆశయాల కు అనుగుణంగా కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం నుండి అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు రాబట్టుకుంటూ ముందుకు వెళుతుండడంతో ప్రస్తుతం కమలాపురంలో రాజకీయ పుత్త వారి చైతన్యం వేగంగా అభివృద్ధికి బాటలు వేస్తుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**కడప జిల్లా బ్యూరో,మేజర్‌న్యూస్:** ఎన్నో ఏళ్లుగా కమలాపురం నియోజకవర్గ ప్రజల ఆశలు ఇప్పుడిప్పుడే నెరవేరుతున్నాయి. తండ్రి ఆశయాలను, ఆకాంక్షలకు అనుగుణంగా కొడుకు గెలిచినప్పటి నుండి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకు వెళుతుండడంతో కమలాపురంలో అభివృద్ధి వేగంగా ముందుకు వెళుతుంది. కమలాపురం నియోజకవర్గం పేరు చెబితేనే మనకు టక్కున గుర్తొచ్చే పేరు పుత్తా నరసింహారెడ్డి. ఎన్నో సంవత్సరాలుగా కమలాపురం రాజకీయాలను శాసిస్తూ తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన నాయకుడు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, ప్రత్యర్థి పార్టీలు ఎన్ని ఇబ్బందులు పెట్టిన తెలుగుదేశానికి కమలాపురంలో గెలుపు బాటలు వేసిన నాయకులుగా నరసింహారెడ్డి కి అధిష్టానం వద్ద మంచి గుర్తింపు ఉంది. ఆ విధంగా తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జిగా నరసింహారెడ్డి వేసిన గెలుపు పాటలను అనుసరించి ఆయన తనయుడు పుత్తా కృష్ణచైతన్య రెడ్డి ..మిగతా 2పేజీలో

## మదనపల్లెలో ఆకాశంలో అద్దెలు



- జిల్లా కేంద్రంతో పెరిగిన ఇళ్ల అద్దెలు
- అద్దె ఇళ్ల కోసం పట్టణంలో అధికారులు వేట
- ఖాళీ స్థలాలకు పెరిగిన ధరలు

**మదనపల్లె, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లె ఏర్పాటు కావడంతో ఒక్కసారిగా పట్టణంలో ఇండ్ల అద్దెలు ఆకాశాన్ని అంటుతున్నాయి. జిల్లా కేంద్రం అవ్వడంతో త్రిపుల్ బెడ్ రూమ్ కలిగిన ఇండ్ల కోసం పట్టణంలో అధికారులు సహాయకుల ద్వారా గాలిస్తున్నారు. జిల్లాలో సెలక్షన్ గ్రేడ్ మునిసిపాలిటీగా ఉన్న మదనపల్లెలో ఇప్పటికి రెండు లక్షలకు పైగా జనాభా ఉన్నారు. జిల్లా కేంద్రం కావడంతో పట్టణంలో జనాభా మరింత పెరగనున్నది. దీనికి తోడు జిల్లా అధికార యంత్రాంగం మదనపల్లిలో నివాసాలు ఉండడంతో పట్టణం మరింత రద్దీగా ఏర్పడనున్నది. సుమారు 60 నుంచి 70 శాఖల వరకు సంబంధించిన అధికారులు మదనపల్లెలో నివసించనున్నారు. ఇప్పటికే జిల్లా అధికారులు ప్రభుత్వ కార్యాలయాలు సిద్ధం చేశారు .అయితే వీరు నివాసాలు ఉండేందుకు పట్టణంలో అద్దె ఇండ్ల కోసం ముమ్మురంగా గాలిస్తున్నారు. పట్టణంలో ప్రధానంగా ప్రశాంతనగర్ సొసైటీ కాలనీ, పి అండ్ టి కాలనీ, రెడ్డీస్ కాలనీ, కురవంక ఎస్బిఐ కాలనీ, ఎన్ వి ఆర్ రోజా ప్లాట్స్, రెడ్డప్ప నాయుడు కాలనీలో ఇండ్ల కోసం అధికారులు గత వారం రోజులుగా గాలిస్తున్నారు. మదనపల్లి లోనే జిల్లా పరిపాలన జిల్లా అధికారులు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా పోలీస్, సాంఘిక సంక్షేమ శాఖ, పశు సంవర్ధక శాఖ, అటవీ శాఖ, వ్యవసాయ శాఖకు సంబంధించిన అధికారులు ఎక్కువగా ఇళ్ల కోసం గాలిస్తున్నారు. దీంతో ఖాళీ స్థలాలకు సైతం ధరలు పెరిగాయి. మునిసిపాలిటీలో, రూరల్ ప్రాంతాల్లో భూములకు కూడా ధరలు పెరిగాయి.ఇప్పుడు ఇదే అవకాశంగా ఇండ్ల యాజమానుల తీరుతో అధికారుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఎన్నో ఏళ్ల కల నెరవేరిన వేళ మదనపల్లి జిల్లా ఏర్పడిన సమయంలో అధికారులను సాధారంగా ఆహ్వానం పలకాలి గాని అవసరాన్ని అవకాశంగా చూస్తే మాత్రం ప్రాంతానికి సేవ చేసే వారి మనసులో చెడు అభిప్రాయం రాకుండా చూసుకోవాలి అని పలువురు తెలియజేస్తున్నారు.జిల్లా సాధించిన వారు జిల్లా అధికార రథ సారథులకు పరిపాలన చేసే బాధ్యత కూడా తీసుకోవాలని పలువురు కోరుచున్నారు.

## శభాష్ 'రూపన్న'

- పుల్లంపేటకు మంచి పని చేశావ్
- ఎన్నో ఏళ్ళ సమస్యకు పరిష్కారం
- పంటకాలువకు నూతన శోభ
- నీటి ప్రవాహంతో ప్రజల హర్షం
- పంట కాలువకు జల హారతి ఇచ్చిన ఇంచార్జి ముక్కారూపానంద రెడ్డి, ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** ఆదివారం రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జి జలహారతి ఇచ్చిన పుల్లంపేటలోని పంటకాలువలో నీరు ప్రవహించేలా చేసిన పనికి శభాష్ రూపన్న అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నో ఏళ్లుగా మురికి కోపంగా ప్రజలకు ఇబ్బందిగా ఉన్న పంటకాలువకు మోక్షం కలిగించే వారే లేరా అని ఆలోచిస్తున్న సమయంలో కాలువ పూడిక తీసి, పుల్లంగేరు నుండి పంట కాలువకు నీరు ప్రవహించేలా చెయ్యడంతో మంచి పని చేసిన టిడిపి ఇంచార్జికి ప్రశంసలు లభిస్తున్నాయి. పుల్లంపేటలో పుల్లంగేరు నుండి పుల్లంపేట,పుత్తనవారిపల్లి,జాగువారిపల్లి గ్రామ పంచాయతీలోని వ్యవసాయదారులకు గత ముప్పై సంవత్సరాలుగా నీళ్లు రాక ఇబ్బంది పడుతున్న తరుణంలో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానందరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి కాలువపనులను ప్రారంభించవలసిందిగా ఆదేశించారు. కాగా వేగంగా కాలువ పనులు పూర్తిచేసి కాలవకు నీళ్లు రప్పించిన శుభ సందర్భంగా తెలుగుదేశం నాయకురాలు ముక్కా వరలక్ష్మమ్మ చేతులతో జలహారతి ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మాట్లాడుతూ పుల్లంపేట మండలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులే పార్టీకి ..మిగతా 2పేజీలో

## ఘనంగా ప్రారంభమైన గండికోట ఉత్సవాలు

- ఉత్సవాలను ప్రారంభించిన మంత్రి దుర్గేష్
- ఉత్సవాలలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు
- వైభవంగా సాగిన శోభాయాత్ర



**కడప బ్యూరో, మేజర్‌న్యూస్ :** ఈ ఉత్సవాలకు ముఖ్య అతిధులు గా.. జిల్లా ఇంచార్జి మంత్రి , బీసీ సంక్షేమ శాఖమంత్రి, రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్, టూరిజం కౌన్సిల్ చైర్మన్ డా.శ్రీధర్ చెరుకూరి తోపాటు రాష్ట్ర ప్రభుత్వ విప్ సి.ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆదినారాయణ రెడ్డి తదితరులుపాల్గొన్నారు. వీరితో పాటు ప్రముఖ సినీ గీత రచయిత జొన్నవిత్తుల రామ లింగేశ్వరరావు గేయాలాపన, చరిత్రకారులు డా. సగిలి సుధారాణి, శ్రీ తవ్వ ఓబుల్‌రెడ్డి కూడా పాల్గొన్నారు..

**వైభవంగా సాగిన శోభాయాత్ర..!!**

గండికోట ఉత్సవాలు-2026 లలో భాగంగా ఆదివారం సాయంత్రం గండికోట సాంస్కృతిక, చరిత్రక కళా వైభవాన్ని ఉట్టిపడేలా.. కన్నుల పండుగగా అత్యంత వైభవంగా ఉత్సవ వాతావరణంలో ప్రారంభమైన ..మిగతా 2పేజీలో

# శభాష్ “రూపన్న”

(మొదటి పేజీ తరువాయి)



బలోపేతమని, పుల్లంపేట మండలం గత ఇరవై సంవత్సరాలుగా అభివృద్ధిలో వెనకబడిపోయిందని, ఇప్పుడు పుల్లంపేట మండలం మీద ప్రత్యేక దృష్టి పెట్టామని అందులో భాగంగానే సి.సి రోడ్లు,వ్యవసాగునీటి కాలువలు మొదలగు మౌళిక సదుపాయాల కోసం కృషి చేస్తున్నామని తెలియజేశారు. అందులకు పుల్లంపేట గ్రామ ప్రజలు, రైతులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ గతంలో ఎన్నడూ చూడని విధంగా గ్రామ, గ్రామానికి నీళ్లు రప్పిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల.చంద్రశేఖర్ నాయుడు, మాజీ అధ్యక్షులు ఆరే సుధాకర్ నాయుడు కృష్ణమనాయుడు,నారాయణ నాయుడు,ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, వైస్ చైర్మన్ చిన్నం శివయ్య,ఉపాధ్యక్షులు కేతు రంగారెడ్డి,జనరల్ సెక్రెటరీ పోలి జగదీశ్వర్ రెడ్డి,వెంకటసుబ్బయ్య యాదవ్,బి.జె.పిఅధ్యక్షులు మనోహర్ రెడ్డి, కంబాల శ్రీనివాసులు,ఆదినారాయణ రెడ్డి,జీకే సుబ్బారెడ్డి,సుధాకర్ రెడ్డి, పెద్దినారాయణ బి.సి నాయకులు భీమిశెట్టి నారాయణ,అనపాల చంద్ర,సుబ్రహ్మణ్యం,బోడ వెంకట రమణ,దిగదారి మురళి, శంకర్ రెడ్డి,రామచంద్రారెడ్డి,కరణం రాజా నాయుడు, చవన అంజి నాయుడు, రెడ్డి కృష్ణంరాజు, ఓలేటి వెంకట్,ఎస్సి నాయకులు మల్లికార్జున,శివ మరియు ఎన్.డి.ఏ కూటమి నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా సగర సంఘము క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్: కడప జిల్లా సగర సంఘము 13 వ వార్షికోత్సవ క్యాలెండర్‌ను ప్రొద్దుటూరు లోని జిల్లా సగర సంఘము కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాదాసు మురళీ మాట్లాడుతూ సగర కులస్థులు రాజకీయంగా ఎదగాలని రాజ్యాంగ పదవులు చేపట్టినప్పుడే కులం అభివృద్ధి చెందుతుందన్నారు. సగర కులస్థులు రాబోయే లోకల్ బాడీ ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించాలని, అన్నిరంగాలలో రానించాలని ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ నిధులను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని, విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థాయి ఉద్యోగలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో కడప జిల్లా గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, రాజు వారి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, సూర్యనారాయణ, నష్యం వెంకటసుబ్బయ్య, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ కొండయ్య, యువజన కార్యదర్శి యువజన కార్యదర్శి ఎక్కలూరు సురేష్, మాదాసు విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగి వేమన జయంతి

వైవియు పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో 19.01.2026 సోమవారం సాయంత్రం 5 గంటలకు ‘ప్రజాకవి’ వేమన జయంతి ని నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, ప్రధాన వక్తగా ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, విశిష్ట అతిథులుగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.శ్రీనివాస్, సభాధ్యక్షులుగా సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి పాల్గొంటారని తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన గండికోట ఉత్సవాలు



శోభాయాత్ర. శోభాయాత్రలో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి, బీసీ సంక్షేమ శాఖమంత్రి, రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్, టూరిజం కౌన్సిల్ చైర్మన్ డా.శ్రీధర్ చెరుకూరి తోపాటు రాష్ట్ర ప్రభుత్వ విప్ సి.ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆదినారాయణ రెడ్డి, యువ నాయకులు భూపేష్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ షేల్కే నచికేత్ విశ్వనాథ్, జిల్లా ఇంచార్జ్ జేసీ విశ్వేశ్వర నాయుడు, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, జెడ్పి సీఈవో ఓబులమ్మ, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు. ఈ నెల 11, 12, 13 తేదీలలో మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా ఉత్సవాల నిర్వహణకు నాందిగా ఉత్సవాల వైబ్స్ ను ప్రజల్లో మరింత ఉత్సాహాన్ని నింపేలా వివిధ రకాల సాంస్కృతిక అంశాలను పురాతన రాచరిక సంస్కృతిని గుర్తుచేసే వేషధారణలతో శోభాయాత్ర సాగింది. మన గత చరితక వైభవాన్ని, సంస్కృతి సంప్రదాయాలకు దర్పణం పట్టే.. గండికోట ఉత్సవాలు -2026 లకు తరలి వచ్చిన సందర్శకులు, పర్యాటక ప్రియులు.. కుటుంబ సమేతంగా, బంధు మిత్రులతో తరలి వచ్చిన ప్రతి ఒక్కరూ శోభాయాత్రలో భాగస్వామ్యమై పారవశ్యం చెందారు. గత గండికోట రాచరిక, చారిత్రక వైభవాన్ని, అప్పటి సంస్కృతిని చూసిన అనుభూతిని పొందారు.

## బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా వెంకట రమణ



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా పుట్టిక వెంకట రమణ (శివానంద పురం 15వ డివిజన్,కడప)ను బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి నియమించారు.ఈ మేరకు ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పుటిక వెంకటరమణ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.పార్టీ సిద్ధాంతాలు దళిత వర్గానికి చేరువ చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.తనకు ఈ పదవి రావడానికి కారణమైన కడప జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి కి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ కు ధన్యవాదాలు చెప్పారు.ఇందుకు సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కి, ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి కి, రాష్ట్ర జిల్లా నాయకులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పెద్దకాంపల్లెలో మసీదు ప్రారంభోత్సవం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలం పెద్దకాంపల్లె గ్రామంలో ఆదివారం నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మసీదును ప్రారంభించారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహా రెడ్డి మాట్లాడుతూ, అన్ని మతాలు సామరస్యంగా జీవించాలన్నదే భారతీయ సంస్కృతి లక్ష్యమని, మతసామరస్యాన్ని కాపాడుకోవడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక వికాసానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. మసీదు ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గంధం మోహన్ బాబు అయ్యవారయ్య, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కమలాపురంలో రాజకీయ ‘చైతన్య’ం

(మొదటి పేజీ తరువాయి)



2024 ఎన్నికల్లో కమలాపురం నుండి టిడిపి జెండా ఎగురవేయడంతో ప్రస్తుతం తండ్రీ కొడుకుల కలయిక తో అటు రాజకీయంగా ఇటు అభివృద్ధి పరంగా కమలాపురం నియోజకవర్గం వేగంగా ముందుకు వెళుతుందని పలువురు ప్రశంసిస్తున్నారు.

**అటు తండ్రి, ఇటు కొడుకు**

అటు తండ్రి పుత్తా నరసింహారెడ్డి నియోజకవర్గంలో ప్రత్యేక పార్టీలకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా ఆరు మండలాలలోనూ రాజకీయంగా టిడిపి బలోపేతం లక్ష్యంగా పనిచేస్తుంటే, ఇటు కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి కమలాపురం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతూ అటు రాజకీయంగా ఇటు అభివృద్ధి పరంగా ముందుకు వెళుతున్నారు. కడపకు ఆనుకొని కూత వేటు దూరంలో ఉన్న ఈ నియోజకవర్గం కావడంతో జిల్లా కేంద్రానికి సమానంగా ఇక్కడ రాజకీయాలు కొనసాగుతున్నాయి. అయితే పుత్త వారి రాజకీయ అనుభవం, అధిష్టానం అండదండలు, తెలుగుదేశం యువ నాయకుని ప్రోత్సాహం మెండుగా ఉండడంతో తండ్రి అనుభవాన్ని , సలహాలు సూచనలతో కమలాపురంలో కృష్ణ చైతన్య రెడ్డి తిరుగులేని నాయకునిగా ఎదిగేలా కమలాపురం రూపురేఖలు మార్చి భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీకి తిరుగులేని సీటుగా కమలాపురం తయారు చేసేలా ముందుకు వెళ్తున్నారు. ఎన్నో ఏళ్లుగా కమలాపురం నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై దృష్టి సారిస్తూ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, ప్రజలకు ప్రశాంత వాతావరణంలో పరిపాలన అందించేలా పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారనే విషయం స్పష్టంగా అర్థం అవుతుంది.

**అభివృద్ధే ప్రధాన ఎజెండా**

కడప జిల్లా లో పులివెందుల తర్వాత కమలాపురం కు ప్రత్యేక స్థానం ఉంది.ఎందుకంటే వై ఎస్ కుటుంబ సభ్యులు పులివెందుల తర్వాత పోటీ చేసేది ఇక్కడే. అయితే వారికి దీటుగా తెలుగుదేశం నాయకులు కూడా ఇక్కడ అంతే బలంగా ఉండడం, డి అంటే డి అనే పరిస్థితి ఉండడంతో ఇప్పుడు భవిష్యత్తు లో టిడిపిని తిరుగు లేదు శక్తిగా నిలిపేందుకు అభివృద్ధి ఎజెండాగా తీసుకొని ఒక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇటు యువ నేత నారా లోకేష్ అన్నదండలతో కమలాపురం ఎమ్మెల్యే తన తండ్రి సహకారంతో ముందుకు వెళ్తున్నారు. యువ నాయకత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ఆశయాలతో మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన కృష్ణ చైతన్య రెడ్డికి అధిష్టానం కూడా మంచి ప్రాధాన్యత ఇస్తుండడంతో కమలాపురం అభివృద్ధికి బాటలు పడుతున్నాయి. భవిష్యత్తులో కడప జిల్లాలో మంచి నాయకునిగా ఎదిగే అవకాశం కమలాపురం ఎమ్మెల్యేకి ఉండడం, గొప్ప రాజకీయ కుటుంబం కావడం, సమస్యలు పరిష్కరించేందుకు సమస్యలు పరిష్కరించే అవగాహన మెండుగా ఉండడం, రాజకీయంగా, అంగ అర్థబలాలు తండ్రి రూపంలో ఎల్లప్పుడూ తోడుగా ఉండడం తో కమలాపురంలో రాజకీయ చైతన్య ము నియోజవర్గ ప్రజలకు భరోసా ఇస్తుందని పలువురు తెలియజేస్తున్నారు. మొత్తానికి కమలాపురం ప్రజలకు అభివృద్ధిని రుచి చూపించి తమ స్థానాన్ని తిరుగులేని విధంగా మార్చుకునేందుకు పుత్తా వారి కుటుంబం వేగంగా ముందుకు వెళుతుందని పలువురు తెలియజేస్తున్నారు. తండ్రి రాజకీయ అనుభవానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారం ఉండడం, యువనేత కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డికి నారా లోకేష్ అన్నదండలు పుష్కలంగా ఉండడంతో భవిష్యత్తులో కమలాపురం రూపు రేఖలే మారే అవకాశాలు మెండుగా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.


LEPAKSHI HANDICRAFTS EMPORIUM
KADAPA

TENDER CALL NOTICE

| S.No. | Name of the Work | ECV |
|---|---|---|
| 1 | Renovation of the existing Lepakshi Handicrafts Emporium at Kadapa. | Rs.15.00 Lakhs |
| 2 | Bid Calling Date | 12.01.2026 |

For further details regarding detailed Tender Notification, specifications andsubmission process,pleasevisit www.lepakshihandicrafts.gov.in.

Sd/-
Manager
Lepakshi Handicrafts Emporium, Kadapa

## వడ్డే ఓబన్న జయంతికి నివాళులర్పించిన వైసిపి నాయకులు



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు టౌన్ స్వాతంత్ర్య సమరయోధుడు విప్లవ వీరుడు వడ్డీ ఓబన్న జయంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిస్తున్న కోడూరు సర్పంచ్ బుడిగి శివయ్య, కోడూరు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, వడ్డిరాజులు , వైసీపీ బీసీ నాయకులు,లక్ష్మయ్య గణేష్ , రంగనాయకులపేట వైసిపి ఇన్చార్జ్ యనమల రత్నయ్య,తన్నీరు ఆంజనేయులు ఎంపీటీసీ సభ్యులు ,పగడాలపల్లి వైసీపీ ఇన్చార్జ్ బొంపల్లి నాగరాజా,వైసీపీ యూత్ పురుషోత్తం రాయల్ మొదలగువారు.

## జాతీయ రహదారి భద్రత మాసం సందర్భంగా పీలేరు డిపోలో అవగాహన సమావేశం



పీలేరు మేజర్‌న్యూస్ : జాతీయ రహదారి భద్రత మాసం సందర్భంగా పీలేరు డిపో గ్యారేజ్‌లో ఆదివారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిపో మేనేజర్ అహ్మద్ రోషన్ అధ్యక్షత వహించగా, పీలేరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై లోకేష్ మాట్లాడుతూ, రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రమాద రహిత రవాణా లక్ష్యంగా డ్రైవర్లు మరియు కార్మికులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. వేగ నియంత్రణ, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, మొబైల్ ఫోన్ వినియోగం నివారించాలని వంటి పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను ఎలా నివారించవచ్చో వివిధ ఉదాహరణల ద్వారా వివరించారు.డిపో మేనేజర్ అహ్మద్ రోషన్ మాట్లాడుతూ, రవాణా సిబ్బంది భద్రతతో పాటు ప్రయాణికుల ప్రాణ రక్షణ కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు కార్మికుల్లో బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ సమావేశంలో గ్యారేజ్ సూపర్వైజర్లు, ట్రాఫిక్ సూపర్వైజర్లు మరియు సుమారు 25 మంది కార్మికులు పాల్గొని, రహదారి భద్రతపై ఎస్సై ఇచ్చిన సూచనలను ఆసక్తిగా విన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన



పెద్ద తిప్ప సముద్రం. మేజర్ న్యూస్ : పెద్దతిప్ప సముద్రం మండలం కందుకూరు గ్రామంలో యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీ స్కూల్ నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆదివారం ఉచిత వైద్య శిబిరానికి వివిధ ప్రాంతాల వారు దాదాపుగా 200 మంది కి చికిత్స చేయగా అందులో 40 మంది వివిధ జబ్బులకు గాను ఉచిత సర్జరీ నిర్వహిస్తామని వైదేహి సిబ్బంది డాక్టర్ కేష్ భరణి తెలిపారు. యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని సేవ ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ రహంతుల్లా స్కూల్ హెచ్ఎంజె శ్రీనివాసులు ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్, రెడ్డి బాషా తదితరులు పాల్గొన్నారు.

# అంతంటివి ఇంతంటివే వీఆర్ఓ

కురబలకోట మేజర్ న్యూస్ : కురబలకోట రెవిన్యూ లో ఆ వి ఆర్ ఏ లు ఇద్దరూ చెప్పిందే వేదం.వారు నంది అంటే నందే పంది అంటే పందే.వారిని ప్రసన్నం చేసుకుంటే రెవిన్యూ లో జరగని పనంటూ ఉండదు.వారిని కాదంటే ఎంతటి పనైనా జరగాలంటే రెవిన్యూ ఆఫీస్ చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిందే.వారిని ప్రసన్నం చేసుకుంటే ఎంతటి కాదనుకున్న పనైనా క్షణాల్లో జరిగిపోతుంది.వారిలో ఏముందో ఏమో తెలియదుకానీ ప్రజలు వారిచుట్టూ ప్రదక్షిణాలు చెయ్యాల్సిందే. రియల్టర్ లు మట్టి తోలుకోవాలన్న, వంకలనూ, వాగులనూ, ప్రభుత్వభూములనూ ఆక్రమించుకోవాలన్న వారిని ప్రసన్నం చేసుకోవాల్సిందే.బోరు బావులకు కర్రెంటు కనెక్షన్ కోసం వోల్టా సర్టిఫికెట్ కావాలంటే ప్రజలు సోమవారంవచ్చి అర్జీ సమర్పించుకోవాలి.తర్వాత అన్ని పరిశీలనాలూ జరిగి వోల్టా సర్టిఫికెట్ వచ్చేసరికి పదినుండి పదహైదు రోజులు పడుతుంది.అదే ఆ వి ఆర్ ఏ లు రమేష్,హరి లకు ఫోన్ పే లు కొడితే అర్జీ సమర్పించాల్సిన పనిలేకుండా రైతుల ఇంటికే వోల్టా సర్టిఫికెట్ ఇంటికే చేరిపోతుంది.రైతులు పొలాలకు మట్టిని తోలుకోవాలన్న ఆక్షేపించే రెవిన్యూ అధికారులు అంగళ్ళు బైపాస్ విశ్వం కాలేజి దగ్గర రియల్టర్లు ఆ వి ఆర్ ఏ లప్రసన్నంతో రాత్రికి రాత్రే వందలాది లోడ్లు తోలుతున్న కన్నెత్తి చూడని రెవిన్యూ అధికారులు.దీని బట్టి ఆ వి ఆర్ ఏ ల మహత్యం ఏమిటో అర్ధమవుతోంది.విశ్వం కాలేజి వద్ద వంక పోరంపోగు ఆక్రమించి ప్లాట్లు వేస్తున్నారు.సుమారు 0.50 సెంట్లు భూమిని నిలుపుదల చేసినట్లు ప్రగల్బాలు పలికిన అంగళ్ళు వి ఆర్ ఓ.తీరా

## వి ఆర్ ఏ ల లాబీయింగులతో మెత్తబడ్డ అంగళ్ళు వి ఆర్ ఓ



నీటికాలువంత వదిలి మొత్తం ఆక్రమించుకున్నా ఎందుకు మిన్నకుండిపోయారో అంతుపట్టని ప్రశ్నగా మిగిలిపోతుందని దీనికంతటికీ కారణం ఆ వి ఆర్ ఏ లను కబ్జా దారులు ప్రసన్నం చేసుకోబట్టే అని చెప్పకనే అర్ధమవుతోంది.ఏది ఏమైనా కురబలకోట రెవిన్యూ లో ఏపనికావాలన్న వారిని ప్రసన్నం చేసుకుంటూనే పని లేదంటే అంతే.పై అధికారులు వారిపై చార్యు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## టిడిపి నాయకులను సత్కరించిన నూతన మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల నాగార్జున



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు ని మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన పెనగలూరు మండలం నూతన మండల పార్టీ అధ్యక్షులు ఎంజర్ల నారాయణ రెడ్డి మరియు చిట్వేలి మండల పార్టీ నూతన అధ్యక్షులు కాకర్ల నాగార్జున అందరిని కలుపుకొని కలిసికట్టుగా పనిచేయండి. పదవి అనేది ఒక బాధ్యతగా చాలెంజిగా తీసుకొని పనిచేయాలి. కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజల్లేకి బలంగా తీసుకెళ్లండిలి కష్టపడ్డ వారికి పదవులు వరించడం హర్షించదగ్గ విషయం. నూతన మండల పార్టీ కమిటీ సభ్యులకు సూచించిన కస్తూరి. తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ కస్తూరి విశ్వనాథ నాయుడుని మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన నూతనముగా ఎన్నికైన పెనగలూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎంజర్ల నారాయణ రెడ్డి గారు మరియు చిట్వేలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాకర్ల నాగార్జున. ఈ సందర్భంగా కస్తూరి విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల అరాచక రాక్షస పాలనలో తెలుగుదేశం పార్టీ కొరకు కష్టపడిన నిజమైన కార్యకర్తలకు పదవులు వరించడం శుభ పరిణామం. అదేవిధంగా మండల పార్టీ కమిటీ సభ్యులందరూ ఒక బాధ్యతగా తీసుకొని గ్రామ గ్రామాన తిరిగి మన కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి నాయకున్ని ప్రతి కార్యకర్తను కలుపుకొని సమిష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా సూచిస్తున్నానన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు నూతనముగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు ఎంజర్ల నారాయణరెడ్డి ని మరియు కాకర్ల నాగార్జునకి ఘనంగా అభినందించి సన్మానించడం జరిగినది. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు ని మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు ని అదేవిధంగా ప్రముఖ న్యాయవాది కేజేపి రెడ్డయ్య ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసిన నూతనముగా ఎన్నికైన మండల పార్టీ కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో పెనగలూరు మండలం లోని కూటమి సభ్యులు మరియు చిట్వేలి మండలంలోని కూటమి సభ్యులు పాల్గొనడం జరిగినది.

# అనంతపురం దానిమ్మపండ్లకు భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్

**- మిట్స్ యూనివర్శిటీ ఐ.పీ.ఎఫ్.సీ మద్ధతు**



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ - టు - బి విశ్వవిద్యాలయం వారు అనంతపురము దానిమ్మపండ్ల కు భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్ కోసం అధికారికంగా దరఖాస్తు సమర్పించబడిందని వైస్ - ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.యూనివర్సిటీలో ని మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్ - ఐపీఎఫ్సీ) మద్దతుతో అనంతపురము దానిమ్మపండ్లకు భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్ కోసం అధికారికంగా దరఖాస్తు సమర్పించబడిందని ఆయన అన్నారు.అనంతపురము దానిమ్మపండ్లకు ప్రత్యేక గుర్తింపు ఉందని,దానిమ్మపండ్ల ముదురు ఎరుపు రంగు గింజలు,అధిక రసం,సమతుల్యమైన తీపి,తేలికపాటి పులుపు,మెత్తని గింజలు మరియు ఎక్కువ కాలం నిలువ ఉండే గుణాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని,ఈ లక్షణాలు అనంతపురం ప్రాంతం యొక్క ప్రత్యేక వ్యవసాయ - వాతావరణ పరిస్థితులతో ముడిపడి ఉన్నాయన్నారు.అనంతపురం దానిమ్మ సాగుదారులు మరియు ఉత్పత్తిదారుల సంఘం,చెన్నైలోని భౌగోళిక సూచికల రిజిస్ట్రీ,ఐపిఆర్ కార్యాలయానికి జిఐ దరఖాస్తును సమర్పించిందన్నారు.ఈ దరఖాస్తు అనంతపురము దానిమ్మపండ్లను అనంతపురం భౌగోళిక ప్రాంతానికి ప్రత్యేకంగా సంబంధించిన ఒక విలక్షణమైన వ్యవసాయ ఉత్పత్తిగా అధికారిక గుర్తింపు కోరుతోందని ఆయన అన్నారు.ఈ ప్రక్రియ తమ యూనివర్సిటీ నుంచి జరగడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.దీని ద్వారా జిఐ రక్షణ ఉత్పత్తి పేరు దుర్వినియోగాన్ని నిరోధించడానికి,నిజమైన సాగుదారులకు మెరుగైన ధర లభించేలా చూడటానికి మరియు అనంతపురము దానిమ్మపండ్ల దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్ విలువను పెంచడానికి సహాయపడుతుందని ఆయన అన్నారు.ఈ రిజిస్ట్రేషనుకు దోహదపడిన అవని ఫారం ల్యాబ్ టెక్నాలజీస్ (ఆఫ్లాబట్) ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ అనంతపూర్,మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్ - ఐపీఎఫ్సీ) మరియు మిట్స్ ఆర్ అండ్ డి సెల్ యొక్క చురుకైన ప్రయత్నాలను మిట్స్ యూనివర్సిటీ వ్యవస్థాపక ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి అభినందించారు.ఈ కార్యక్రమంలో అడ్వైసెర్ (ఆర్ అండ్ డి) డాక్టర్ తులసిరామ్ నాయుడు,అసోసియేట్ డీన్ (ఆర్ అండ్ డి) డాక్టర్ పి.శివయ్య,అధ్యాపక సభ్యులు,ఉత్పత్తిదారుల కంపెనీ ప్రతినిధి బి.సర్వేశ్ మరియు ఇతర వాటాదారులు పాల్గొన్నారు.

## వైఎస్ భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ కొంగనపల్లి విజయ్ కుమార్



**పులివెందుల, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌లో రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ కొంగనపల్లి విజయ్ కుమార్, వైసీపీ ప్రముఖ నాయకులు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ వైయస్ భాస్కర్ రెడ్డికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైయస్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ప్రజాసేవలో సోషల్ మీడియా పాత్ర, ప్రభుత్వ కార్యక్రమా లను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లే అంశాలపై ఆహ్లాదకరమైన వాతావరణంలో చర్చించారు. సోషల్ మీడియా ద్వారా పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని ,పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని విజయ్ కుమార్ కిసూచించా రు. ఈ కార్యక్రమంలో లోకేష్ రాయల్ ,నిఖిలేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవోపా అధ్యక్షునిగా బైరిశెట్టి సునీల్

### అవోపా బలోపేతానికి కృషి చేస్తాం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(అవోపా) అధ్యక్షునిగా మరోసారి బైరిశెట్టి సునీల్ కుమార్ ఎన్నికయ్యారు. ఆదివారం వాసవి కళ్యాణ మండపంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులందరూ సునీల్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అవోపా సలహాదారు కొప్పరపు శ్రీనివాసులు శెట్టి ప్రకటించారు. కార్యవర్గ సభ్యులు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరోసారి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అవోపా బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని, సమిష్టిగా ముందుకెళ్తామన్నారు. అలాగే గతంలో అవోపా ద్వారా చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరిన్ని చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, సలహాదారులు మిట్టా నర్సింహులు, దారా సుబ్బరాజు, సభ్యులు పినుపోలు చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ చూపి దేశానికి పేరు ప్రఖ్యాతలను సంపాదించాలి

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** క్రీడల్లో తమ ప్రతిభను చూపి, దేశానికి పేరు ప్రఖ్యాతలను సంపాదించాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. నేపాల్ వేదికగా గత డిసెంబర్ నెలలో నిర్వహించిన సౌత్ ఏషియన్ గోల్ షాట్ బాల్ చాంపియన్షిప్ పోటిల్లో భారత జట్టు ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. అలాగే బంగారు పతకం గెలుచుకుని దేశానికి గర్వకారణంగా నిలిచింది. భారత జట్టులో కడప జిల్లాకు చెందిన రాచవీటి తేజేంద్ర, తిరుపతి జిల్లాకు చెందిన రెడ్డిచర్ల దేవిప్రియ పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో ఆదివారం పులివెందులలోని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తన నివాసంలో క్రీడాకారులను, ఏపి రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రెడ్డి, అసోసియేషన్ వారిని ఆత్మీయ ఆహ్వానం పలికి సన్మానించారు. దాదాపు ఏడు దేశాల జట్లతో పోటిపడి విజయం సాధించడం అత్యంత గర్వకారణమన్నారు. ఈ విజయం భారత దేశానికి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని ఎమ్మెల్సీ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సొంతం చేసుకుని దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడాకారులను ఎమ్మెల్సీ అభినందించారు.

## పార్నపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి జాతర



**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి జాత రను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా సంప్రదాయానుసారం దున్నపోతు నరకడం కార్యక్రమం నిర్వహించగా, గ్రామమంతా ఒక పెద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఆ గ్రామంలోని హిందూ బంధువులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్నపల్లి గ్రామ టీడీపీ జొన్నగడ్ల ధనంజయ నాయుడు పాల్గొని భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అలాగే యూత్ లీడర్ యశ్వంత్ చౌదరి, శ్రీనివాస్ నాయుడు, పుల్లా నాయుడు నారాయణస్వామి తదితరులు పాల్గొని జాతరను విజయవంతం చేశారు.

## స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

### మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్



**పులివెందుల, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న గొప్పతనాన్ని అందరికీ చాటి చెప్పాలని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పులివెందుల బీసీ సంఘం నాయకులు , పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ డిఆర్డిఏ ఏపిఎం ఆంజనేయులు మల్లికార్జునపురం రాజా మాజీ కౌన్సిలర్ నాగరాజు లు అన్నారు. ఆదివారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో గాంధీ సర్కిల్ లోవడ్డెర కులస్తుల ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న 219 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత తొలి స్వాతంత్ర్య సంగ్రామానికి పదేళ్ల ముందే బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు చేసిన వడ్డే ఓబన్న వీరత్వానికి మారుపేరు అని కొనియాడారు. స్వాతంత్ర సమరయోధుడు ఒడ్డె ఓబన్న 1807 జనవరి 11వ తేదీన రాయలసీమలోని రేనాడు ప్రాంతంలో జన్మించారని ఆ ప్రాంత బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ అధీనంలో ఉన్నప్పుడు 1846లో సాయుద పోరాటం జరిగింది. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రధాన సహచరడిగా 5 వేలమందికీ సైన్యాధ్యక్షుడి గా వుండి వడ్డే ఓబన్న బ్రిటిష్ వారిపై విరోచితా పోరాట యుద్ధాలు చేసారని అన్నారు. చివరిగా 1846 లో జరిగిన జగన్నాథ కొండ యుద్ధంలో వడ్డే ఓబన్న వీర మరణం పొందారు అని వారు తెలిపారు. ఓబన్నగారిని ఆదర్శంగా తీసుకోని బిసిలు మనమేంతో మనకంత అంటూ తమ హక్కులకై పోరాడాలని అప్పుడే బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ డిఆర్‌డిఏ ఏపిఎం ఆంజనేయులు, మల్లికార్జునపురం రాజా మాజీ కౌన్సిలర్ నాగరాజు వడ్డెర సంఘం అధ్యక్షులతో పాటు వడ్డెర కులస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెలిదండ్ల జెడ్పీ హైస్కూల్ 1980--81 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని వెలిదండ్ల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980--81 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. కీర్తిశేషులైన ప్రధానోపాధ్యాయులు చెన్నారెడ్డికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, పాఠశాలలో పొందిన విద్య తమ జీవితాలకు దిశానిర్దేశం చేసిందని, గురువుల బోధనలే తమను ఈ స్థాయికి చేర్చాయని వారు గుర్తుచేశారు. అప్పటి పాఠశాల రోజులు, సహపాఠులతో గడిపిన మధుర జ్ఞాపకాలు మరచిపోలేనివని వారు పేర్కొన్నారు. ఇలాంటి సమ్మేళనాలు స్నేహబంధాలను మరింత బలపరుస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

సమ్మేళన నిర్వహణకు అయ్యే ఖర్చును హైదరాబాద్‌లో స్థిరపడిన సుదర్శన్ రెడ్డి భరించగా, జీవి రంగా రెడ్డి, కృష్ణా రెడ్డి, పెద్ద ఓబుల రెడ్డి నిర్వాహకులుగా వ్యవహరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు సీబీఆర్ డ్యాం వద్ద కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరువేశారు. ఈ కార్యక్రమంలో ఆటల పోటీలు నిర్వహించగా, విజేతలుగా నిలిచిన మహిళలకు చీరెలు బహూకరించారు. అంతేకాకుండా సమ్మేళనానికి హాజరైన ప్రతి మహిళకు చీరెలు పంపిణీ చేశారు. చివరగా అందరూ కలిసి విందును స్వీకరించి, ఉత్సాహభరిత వాతావరణంలో సమ్మేళనాన్ని నిర్వహించారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చరిత్రలో వడ్డెర ఓబన్న ఘనత

### చిట్వేలి లో వడ్డెర ఓబన్న విగ్రహా ఆవిష్కరణ

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కూడా చైర్మన్ రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి

చిట్వేలి మేజర్‌న్యూస్: ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, ఘన చరిత్ర ఆ చరిత్రలో వడ్డెర ఓబన్న, ఘనత చరిత్రకు గౌరవం తెల్ల దొరలపై విరుచుకుపడ్డ వీరుడు వడ్డెర ఓబన్న, విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం గర్వంగా భావిస్తున్నామని. ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ కూడా చైర్మన్ ముక్క రూపానంద రెడ్డి, ఆయన సతీమణి వరలక్ష్మి, టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి, పార్లమెంట్ బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర,చిట్వేలి మండల టిడిపి యువ నాయకులు రాజు కుంట నరసింహ, వెల్లడించారు. ఆదివారం, చిట్వేలి మండల పరిధిలోని కేకే వడ్డేపల్లి, మూల రోడ్డు వద్ద వడ్డెర సంఘ నాయకులు ఏర్పాటుచేసిన వడ్డెర ఓబన్న, విగ్రహావిష్కరణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర ఓపన్న, మండలంలో అభివృద్ధి తో పాటు చరిత్రను గొప్ప వ్యక్తుల స్మృతులను కాపాడుటం కూడా తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రజల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇలాంటి కార్యక్రమాలను మరింత పోక్ష ఇస్తామని స్పష్టం చేశారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, చరిత్ర మరువలేనిదని ఆయనతో పాటు తెల్లదొరలను ఎదుర్కొన్న వడ్డెర ఓబన్న, చరిత్ర కూడా అంత గొప్పదన్నారు. బ్రిటిష్ పాలనలో ప్రజల కోసం పోరాటం చేసిన ఘనత వడ్డెర ఓబన్నకు దక్కుతుందన్నారు. ఆయన విగ్రహాన్ని మా చేతులు మీదుగా ఆవిష్కరించడం ఎంతో గర్వించదగ్గ విషయంగా భావిస్తున్నామన్నారు. ఆయన చేసిన త్యాగాలు సమాజానికి అందించిన సేవలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వందలాదిమంది కదం తొక్కి విగ్ర హావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తు న్నామన్నారు. వడ్డెర సంఘ నాయకులు అందరికీ అభినందనలు తెలిపారు. అనంతరం వందలాదివందికి ముక్కారూపానంద రెడ్డి, సతీమణి వరలక్ష్మి, వారి



చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ నాయకులు, జనసేన నాయకులు మాదాసు నరసింహ, మద్దూరి మన్మధ, షేక్ రియాజ్, టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు రంగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, యానాది రాజు, పెద్దం గారి సాయి, డాక్టర్ మహేష్ రెడ్డి, నరసింహులు, వెంకటరమణ యాదవ్, తుమ్మ కొండ చిరంజీవి, ఎన్‌ఆర్ లోక్నాథ్, గొబ్బిళ్ళ చంగల్ రాయుడు, వడ్డెర సంఘ జిల్లా రాష్ట్ర నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబ్బన్న

### వడ్డె సంఘం పీలేరు నియోజకవర్గం అధ్యక్షులు వీర మోహన్



పీలేరు మేజర్ న్యూస్: తెలుగుజాతిలో ముఖ్య స్వతంత్ర సమరయోధుడు ముఖ్యంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ వారిపై పోరాడిన సమయంలో సంచార జాతికి సంబంధించిన యోధుడు, తన తెగల సైన్యానికి అధ్యక్షత వహించిన రాయలసీమలో పోరాటాలు చేసిన వ్యక్తి అని బీసీ సంక్షేమ పీలేరు అధ్యక్షులు వీర మోహన్ తెలియజేశారు. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు వడ్డే ఓబన్న అని ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ముఖ్య అనుచరుదిగా వడ్డే ఓబన్న పనిచేశారని, వడ్డే,బోయ,చెంచు తెగలకు,నాయకత్వహించినటువంటి వ్యక్తి ఓబన్న అని అలాగే వడ్డే ఓబ్బన్న తెలుగు ప్రాంతం వీర యోధుడు, స్వతంత్ర సమరయోధం లో తనదైన ముద్ర వేసిన వ్యక్తి వడ్డెర ఓబన్న అని వడ్డె సంఘం నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, ఫ్తరాజేష్, సురేంద్ర, విజయ్, సురేష్,ఆనంద,రమణ, చంద్ర, దొరస్వామి, గంగాధర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గంగాపురమ్మ తల్లి ప్రజలను చల్లగా చూడు తల్లి



సంబేపల్లి మేజర్ న్యూస్ : గంగాపురమ్మ తల్లి ప్రజలు క్షేమంగా చల్లగా పాడిపంటలతో సుభిక్షంగా ఉండేలా దీవించు తల్లి అంటూ వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి పూజలు నిర్వహించారు. రాజేశ్వర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆదివారం మండలంలోని .దేవపట్ల గ్రామం యర్రబల్లి లో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ గంగాపురమ్మ తల్లి వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. 41 రోజులు, ఎంతో భక్తి శ్రద్దలతో హోమాలతో గ్రామ ప్రజలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారిచ్చిన తేనేటి విందును స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దేవపట్ల మదనమోహన్ రెడ్డి, యువరాజ్ నాయుదు, ,మహదేవ రెడ్డి, దేవపట్ల వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి శివరాణి భౌతికకాయానికి నివాళులు



సంబేపల్లి మేజర్న్యూస్ : రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇంటర్ విద్యార్థి ఇసుకపల్లి శివరాణి భౌతిక కాయానికి ఆదివారం నివాళులర్పించిన వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి. రెడ్డివారిపల్లి పంచాయతీ ఎగువరాజుపల్లి హరిజనవాడ నివాసి ఇసుక పల్లి ట్రైలర్ కృష్ణ కూతురు శివరాణి తిరుపతి పట్టణంలో ఇంటర్ చదువుతూ ఉండేది. సంక్రాంతి పండగ సందర్భంగా సెలవులు ఇవ్వడంతో దేవపట్లకు వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినది. విషయం తెలుసుకుని వారి స్వగ్రామమైన ఎగువరాజు పల్లి హరిజనవాడకు వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యువరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో 'రెడ్డి అనుబంధ మహోత్సవం విజయవంతం చేయండి. ....పులి సత్యనారాయణ రెడ్డి

పీలేరు మేజర్ న్యూస్ : భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని "రెడ్డి అనుబంధ మహోత్సవం"ను ఫిబ్రవరి 1వ తేదీ, ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి స్థానిక మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 8:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుపతి--తుకివనం రోడ్‌లో ఉన్న ఆర్.పి.ఆర్ కన్వెన్షన్ హాల్ వేదికగా ఈ మహోత్సవం జరగనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రెడ్డి సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు, సాంస్కృతిక అనుబంధం, సోదరభావం మరియు సామాజిక సమన్వయాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మహోత్సవంలో భాగంగా వివిధ సామాజిక సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ వేడుకలు నిర్వహించి రెడ్డి సమాజంలోని అన్ని వర్గాలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ శుభ సందర్భానికి అన్ని ప్రాంతాల నుంచి రెడ్డి కుటుంబాలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పులి సత్యనారాయణ రెడ్డి ఆహ్వానించారు. హాజరయ్యే అతిథుల సౌకర్యార్థం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే రోజు ఉదయం 7:30 గంటలకు కలికిరి ధరణి హోటల్ నుంచి రెడ్డి సంఘ సభ్యులు ర్యాలీగా కార్యక్రమ స్థలానికి చేరుకుంటారని, పీలేరు నియోజకవర్గంలోని రెడ్డి సోదరులు పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొని మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## చిన్నమండెం మండల టిడిపి మైనార్టీ అధ్యక్షుడు రహంతుల్లా కుమారుని నిఖా

### వేడుకలలో పాల్గొన్న మంత్రి రాముడన్న గారి కుటుంబ సభ్యులు



చిన్న మండెంమేజర్. న్యూస్ : ఆదివారం రోజు మధ్యాహ్నం అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం లో గల వీఎమ్ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన చిన్నమండెం మండల టిడిపి మైనార్టీ అధ్యక్షుడు రహంతుల్లా ఖాన్ కుమారుని నిఖా వేడుకలలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు..ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి హరితమ్మగారు ఌ వారి సోదరుడు రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మరియు జిల్లా మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## శ్రీ నలంద హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



సిద్దవటం మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ నలంద ఉన్నత పాఠశాల లో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలు విజయవంతం అయ్యాయని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి. వెంకటేష్ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యోగి వేమన విశ్వవిద్యాలయం అకడమిక్ కన్సల్టెంట్ లలిత కళల విభాగం నుండి బి. చిన్న రాయుడు, ఎం. వాసవి, రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి ఎం.శంకరయ్య విచ్చేశారు. వీరికి పాఠశాల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం ఘనంగా స్వాగతం పలికారు. వీరు మాట్లాడుతూ నానాటికి అంతరించిపోతున్న మన సంస్కృతి,సంప్రదాయాలను పండుగల యొక్క విశిష్టతలను తెలుపుతూ మూడు రోజులపాటు నిర్వహించే భోగి ,సంక్రాంతి, కనుమ పండుగలను ఒక్క రోజులో విద్యార్థిని విద్యార్థులు చేసినటువంటి విధానాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని వారన్నారు. అలాగే విద్యార్థినీ విద్యార్థులకు రంగవల్లి ల పోటీలు, భోగి మంటలు పాల పొంగళ్ళు, విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లులచే భోగి పళ్ళు వేయించడం, గాలిపటాలు ఎగురవేయడం హరిదాసులు, బుడబుక్కల వారు పశువును అలంకరించడం, గొబ్బెమ్మలను పండగ యొక్క విశిష్టతను తెలుపుతూ విద్యార్థులు చేసినటువంటి నృత్యాలు , సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా కార్యక్రమాల నిర్వహణ మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాభారతంలోని రామాయణం నుండి విద్యార్థులు చేసిన నృత్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ బీవీడీ సభ హై స్కూల్ కరస్పాండెంట్ ఎండి మధుసూదన, పాఠశాల కరస్పాండెంట్ బాలు గారి వెంకటసుబ్బయ్య, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ఏ. రాజశేఖర్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమరయోదులకు నివాళులు



చిన్న మండెం మేజర్ న్యూస్. : స్వాతంత్ర్య సమరయోధులు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. సిపాయిల తిరుగుబాటుకు ముందే బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు వడ్డే ఓబన్న. దేశం కోసం పోరాడిన తొలి స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నెముకలా నిలిచారు. ఆయన సాగించిన అలుపెరుగని పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను స్మరించుకుందాం.మంత్రి రామప్రసాద్ రెడ్డి.

## వడ్డే ఓబన్న ఉద్యమ పోరాటం భావితరాలకు స్ఫూర్తి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చేసిన ఉద్యమ పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు పేర్కొన్నారు.ఆదివారం మదనపల్లె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి,బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆర్.నాగేంద్ర రాజు,బీసీ సంఘాల నాయకులు,పూలమాలలు వేసి నివాళు లర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా జిల్లా డీఆర్ఓ మాట్లాడుతూ వడ్డే ఓబన్న 1807 జనవరి 11న కర్నూలు జిల్లా (ప్రస్తుతం నంద్యాల జిల్లా) నొస్సం గ్రామంలో వడ్డె సుబ్బన్న,సుబ్బమ్మ దంపతులకు జన్మించారన్నారు.గ్రామ తలారిగా పనిచేస్తూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు.ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నేతృత్వంలో జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామిగా సుమారు 9 వేల మంది సైనికులతో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగించారన్నారు.అబశ్రీశ్రీరైతుల హక్కుల పరిరక్షణ కోసం,బ్రిటిష్ అణిచివేతకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న చేసిన త్యాగం,ధైర్యం,దేశభక్తి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. 1846 – 47 మధ్య కాలంలో స్వాతంత్రం కోసం జరిగిన అనేక యుద్ధాల్లో తన సైన్యంతో కలిసి వీరోచితంగా పోరాడారని తెలిపారు.జిల్లా బీసీ సంక్షేమ అధికారి నాగేంద్ర రాజు మాట్లాడుతూ వడ్డే ఓబన్న,ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సన్నిహిత మిత్రుడిగా,ఆయన సైన్యంలో ముఖ్య నాయకుడిగా,సైన్యాధ్యక్షుడిగా పనిచేశారన్నారు.బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ విధించిన అధిక శిస్తులు,కరువు,పంట నష్టాల వల్ల ప్రజలు ఎదుర్కొన్న అణిచివేతకు వ్యతిరేకంగా పోరాటం సాగించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం గౌరవ అధ్యక్షులు జరిపిటి రెడెప్ప,మదనపల్లె రూరల్ టిడిపి అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,మేకల రెడ్డిశేఖర్,బండి ఆనంద్,సర్పంచ్ ప్రభాకర్,టిడిపి రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి,హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్,విశ్వబ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 15న వెల్లాలలో పార్వేట ఉత్సవం



రాజుపాళెం,మేజర్ న్యూస్: ఆలయ సాంప్రదాయ ప్రకారం వెల్లాల పుణ్యక్షేత్రంలోపార్వేట ఉత్సవాన్ని ఈనెల 15న గురువారం మకర సంక్రాంతి పండగ రోజున అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ ఈవో కె.వి.రమణ తెలిపారు పండగ రోజు ఉదయం 9 గంటల నుండి ఆలయం నుండి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి గంగా పార్వతీ సమేత శ్రీ భీమిలింగేశ్వర స్వామి పార్వేట ఉత్సవాన్నినిర్వహిస్తామన్నారు ముందుగా గోపాయ పల్లె గ్రామం నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం మల్లె వేముల గ్రామం ఆ తర్వాత రాజుపాళెంమండలంలోని దద్దనాల పగిడాల కుమ్మర పల్లె పర్లపాడు గ్రామాల్లో ఈ పార్వేట ఉత్సవం అదే రోజు రాత్రి వరకు సాగుతుందన్నారు స్వామి వార్ల వెంట బయలుదేరే పరివారానికి ఆయా గ్రామ ప్రజలు తగిన వసతులు ఏర్పాటు చేసి స్వాగతం పలకడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

# బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా ఇలియాస్



కడప టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా ఇలియాస్ నియమితులయ్యారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నాకు భారతీయ జనతా పార్టీ కడప జిల్లా మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమించిన బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. తనకు సహకరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి , రాష్ట్ర కుటుంబ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి కి,మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషా కి,జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి కి, బీజేవైఎం జాతీయ నాయకులు బత్తల పవన్ కుమార్ కు, భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు అందరికీ నా హృదయ ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు



కడప టౌన్, మేజర్న్యూస్: వడ్డెర ఓబన్న 219 వ జయంతిని పురస్కరించుకొని వడ్డెర ఓబన్న విగ్రహానికి వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డేరంగుల శ్రీనివాసులు (సింహాద్రి ) ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు,జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి సరస్వతి పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర ఓబన్న పోరాటాలు, ఉద్యమాలు మరువనివని కొనియాడారు. స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన వడ్డెర ఓబన్నను స్మరించుకోవడం మనందరి బాధ్యతని తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బత్తల జానకిరామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తల శ్రీను, గౌరవ సలహాదారులు బత్తల లింగమూర్తి, నగర అధ్యక్షులు రాయచోటి సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి గంపా శివ,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ గండికోట వెంకట సుబ్బయ్య, గంపా వీరయ్య, గంప వెంకటసుబ్బయ్య, బండారు వెంకటరమణ, బండారు మల్లికార్జున,రామకృష్ణ గోగుల శ్రీను, మంజుల, సుబ్బరాయుడు, ఎస్.వి రమణ, గంగరాజు, సుబ్బ నరసయ్య బత్తల వెంకటేష్,గంప మల్లికార్జున,నంద్యాల నాగ సుబ్బన్న, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతికి పార్వేట సంబరాలు

## ఆలయాలవారసత్వ వేడుకలు
## అనాదిగా కొనసాగుతున్న సాంప్రదాయం
## భక్తుల చెంతకు దేవదేవర్లు





రాజుపాళెం,మేజర్ న్యూస్: అనాదిగా పురాతన ఆలయాలనుండి మకర సంక్రాంతి కనుమ రోజ పార్వేట ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది ఆయా గ్రామాల్లో ఆలయాల నుండి ప్రారంభమయ్యే పార్వేట ఉత్సవంలో దేవేరిలతో స్వామివారు ఊరేగింపుగా వెళ్లి భక్తుల చెంతకు వచ్చి దర్శనమిస్తారు గ్రామ ప్రజలు మహిళలు స్వామివారి పార్వేట ఉత్సవానికి స్వాగతం పలికేందుకు గ్రామం పొలిమేర వద్దకు చేరుకుంటారు స్వామి వారి ఉత్సవ మూర్తుల పల్లకి వాహన సేవను భజన సంకీర్తనలు దేవతామూర్తుల వేషధారణ చెక్కభజన కోలాటాలు తప్పెట్లు మంగళ వాయిద్యాలనడుమ ఎంతో సందడిగా గ్రామానికి తోడుకొని వెళ్తారు అక్కడ పండగ వాతావరణం నెలకొంటుంది గతపార్వేటఉత్సవసాంప్రదాయాలను ఇప్పటికీ కొనసాగుతున్నాయి ఈ ప్రాంతంలో జరిగే పార్వేట ఉత్సవాలు ప్రసిద్ధిగాంచాయి

జిల్లాలో ప్రసిద్ధిగాంచినవెల్లాల దేవస్థానం నుండి సంక్రాంతి పండుగ రోజుపార్వేట ఉత్సవాన్ని రాజుల కాలం నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు పూర్వపు పెద్దల ద్వారా తెలుస్తోంది 15వ శతాబ్దంలో హనుమత్ మల్లు అనేయాదవరాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది ఈ ఆలయం నుండి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి గంగా పార్వతి సమేత శ్రీ భీమలింగేశ్వర స్వామి పార్వేట ఉత్సవాలు అంగరంగ వైభవంగాజరుపుతారు వాహనంపై ఉత్సవ మూర్తులను బెంగళూరు నుంచి తీసుకొచ్చినప్రత్యేక పూలతో అలంకరించి సిద్ధం చేస్తారు ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వార్ల పార్వేట ఉత్సవం గత సాంప్రదాయ ప్రకారం నిర్దేశించిన గ్రామాలకు బయలుదేరుతుంది దేవస్థానం పరివారం వెంటరాగా నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం మల్లె వేముల గ్రామానికి వెళ్లి అక్కడ నుంచి తిరిగి రాజుపాళెం మండలంలో ఈ ఉత్సవం సాగుతుంది ఆయా గ్రామాల్లో జరిగే ఈ పార్వేటలో అడుగడుగున స్వామివార్లకు భక్తులు నీరాజనాలను పలుకుతారు మకర సంక్రాంతి పండగ రోజు కాకుండా కనుమ రోజు టంగుటూరు గ్రామంలో పూర్వం జనమే జయ మహారాజు కాలంలో నిర్వహించిన ఆలయాలనుండి పార్వేట ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది ముందుగా గ్రామంలోని ఊరిగవిని పై భాగంలో ఉన్న పురాతన శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం నుండి పార్వేట ఉత్సవం బయలుదేరుతుంది పార్వతి దేవి సమేత శ్రీ సోమేశ్వర స్వామి శ్రీ వీరభద్ర స్వామి ఉత్సవమూర్తులను నంది వాహనంపై కూర్చుండబెట్టి పార్వేటకు భక్తులుమోసుకుంటూఅంగరంగవైభవంగాబయలుదేరుతారు గ్రామం సెంటర్ కు రాగానే అక్కడే ఉన్న శ్రీ మదన గోపాల స్వామి ఆలయం నుండి రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదనగోపాల స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో కూర్చుండబెట్టి భక్తులు ఆలయం నుండి కిందికి తీసుకువస్తారు అక్కడినుండి రెండు ఆలయాల పార్వేట ఉత్సవం గ్రామ పొలిమేర వరకు సాగుతుంది అక్కడ స్వామి వార్లవేటకు సూచికంగా గొర్రెను వదులుతారు భోగి సంక్రాంతి కనుమ మూడు రోజులపాటు ఈ రెండు ఆలయాల్లో ప్రత్యేక పూజలు పార్వేట ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవోలు ఏ శ్రీధర్ డివి రమణారెడ్డి తెలిపారు పండగ రోజు వెల్లాల పుణ్యక్షేత్రం కనుమ రోజు టంగుటూరు గ్రామంలో జరిగే పార్వేట ఉత్సవాలు తిలకించేందుకు ఆయా గ్రామ ప్రజలు బంధువులతో కిటకిటలాడుతుందిఈ పార్వేట ఉత్సవాలను ప్రజలు ఎంతో గొప్పగా చెప్పుకుంటారు.

# భగవద్గీత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి



సింహాద్రిపురం మేజర్ న్యూస్: సింహాద్రిపురం మండలంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ పాత భవనం లో ఆదివారం ఉదయం 11 గం నుంచి 12 గంటల వరకు భగవద్గీత సంస్కారంలపై క్లాసులు కొనసాగాయి. 4 నెలలుగా మేడా సునీతా 12 సం బాల బాలికలకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. సంక్రాంతి సెలవు దినాల సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 11 నుంచి12 గం వరకు విద్యార్థులకు ఉచిత తరగ తులను నిర్వహించనున్నారు. కావున ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. కార్య క్రమం లో నిర్వాహకులు యాగంటి బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నల్లపురెడ్డి పల్లెలో కేబుల్ వైర్లు చోరీ



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల మండలం పరిధిలోని ఫోన్ చేయరా శంకర్ కు నల్లపురెడ్డి పల్లె గ్రామంలో కేబుల్ వైర్లు చోరీ చేశారు. నల్లపురెడ్డి పల్లె గ్రామానికి చెందిన రిషికేశ్ రెడ్డి అనే రైతు తోటలోని సుమారు 500 మీటర్ల గల కేబుల్ వైరును అపహరించారు. 500 మీటర్ల విలువ సుమారు లక్ష 20,000 ధర ఉంటుందని రైతు అంటున్నాడు. తోటలో ఉన్న రూం తాళాలు పగలగొట్టి గదిలోని 500 మీటర్లతో పాటు సీసీ కెమెరాని కూడా ధ్వంసం చేశారని బాధ్యత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కేవలం కేబుల్ వాళ్ళనే టార్గెట్ చేస్తూ వారానికి ఒకసారి పదివేలకు ఒకసారి చోరీలకు పాల్పడుతున్నారని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధిత రైతు ఆదివారం పులివెందుల పోలీస్ స్టేషన్లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

# కృత్రిమ మేధపై ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహణ



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని కే ఎల్ ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంశంపై ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ను ఘనంగా నిర్వహించారు. వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న కృత్రిమ మేధపై ఉపాధ్యాయులకు సమగ్ర అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సాఫ్ట్వేర్ పరిశ్రమలో ఉన్నత స్థాయిల్లో పని చేస్తున్న కిషోర్, శివ శంకర్లు రిసోర్స్ పర్సన్లుగా హాజరై, కృత్రిమ మేధ ప్రాథమిక అంశాలు, వాస్తవ ప్రపంచంలో దాని వినియోగాలు, విద్యారంగంలో ఏఐ పాత్ర, భవిష్యత్తులో ఉన్న అవకాశాలపై విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా బోధన విధానాలను మరింత సమర్థవంతంగా రూపొందించడంలో ఏఐ ఎలా ఉపయోగపడుతుందో ఉదాహరణలతో స్పష్టంగా వివరించారు. కార్యక్రమ ప్రారంభంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఇటువంటి ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్లు ఉపాధ్యాయుల విజ్ఞానాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, తద్వారా విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించగలమని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవడం నేటి ఉపాధ్యాయులకు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్గా బి. మహేష్ నాయక్ వ్యవహరించగా, కళాశాల అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు అడిగిన సందేహాలకు రిసోర్స్ పర్సన్లు స్పష్టమైన సమాధానాలు ఇవ్వడంతో కార్యక్రమం అత్యంత ప్రయోజనకరంగా సాగింది. ఈ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ సోమవారం కూడా కొనసాగుతుందని, మరిన్ని సాంకేతిక అంశాలపై లోతైన శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వెలుగు సంస్థలో ఆశ్రయం పొందుతున్న వృద్ధురాలు మృతి

### నివాళులర్పించిన సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : అమ్మచెరువు మిట్టనందు గల వెలుగు వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుచున్న పూజారి జయమ్మ (82) అనే వృద్ధురాలు ఆదివారం ఉదయం తుదిశ్వాస విడిచారు.ఆమె మృతదేహానికి సెక్రటరీ ఎం.ఉదయమోహన్ రెడ్డి,వెలుగు ఈసీ మెంబర్ ఇ.సుజాత,వెలుగు స్కూల్ ప్రిన్సిపాల్ లీనాకుమారిలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.పూజారి జయమ్మ కుమారుడు చంద్రకాలనీలో నివాసం ఉంటున్నాడు.ఆమె మృతి చెందిన సమాచారాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.తరువాత ఆమె కుమారుడు కె.ప్రసాదుకు సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి,సోషల్ వర్కర్ గీత,నర్సు గీతాంజలి మృతదేహాన్ని అప్పగించారు.చివరగా వెలుగు వృద్ధాశ్రమంలోని వృద్ధులు,నిబ్బంది జయమ్మ మృతదేహానికి నివాళులర్పించారు.

## కోలవల్లి సిద్దమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన బత్యాల



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు మండలం రెడ్డివారిపల్లి గ్రామ నివాసి కోలవల్లి సిద్దమ్మ అకాల మరణం చెందగా ఆదివారం నాడు వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండల కేంద్రంలో ఆదివారం వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి దేశం గర్వించదగ్గ మహా ధీశాలి వడ్డే ఓబన్న చిరస్మరణీయుడని మండల వడ్డెర సంఘ అధ్యక్షుడు రేపన మల్లికార్జున కొనియాడారు. వడ్డే ఓబన్న జయంతిని రాజకీయ పార్టీలకు అతీతంగా మండలం లోని వడ్డెరులు ఆయన చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు.భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి వడ్డే ఓబన్న అమర్ రహే నినాదాలతో హోరెత్తించారు.వడ్డే ఓబన్న స్ఫూర్తితో వడ్డెర జాతి బిడ్డలు విద్య తోబాటు ఆర్థికంగా అభివృద్ధి చెంది అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడవాలని వక్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో పూజారి వెంకటరమణ, దేరంగుల చంద్ర, రేపన బాబు,రేపన చౌడేశ్వర, మహిళా నాయకురాలు రామలక్ష్మమ్మ, రేపన సిద్ధమల్లు, తేపల్లె రెడ్డప్ప, ఉప్పుతోళ్ల శివరాం, అశోక్, పురుషోత్తం, శ్రీనివాసులు, మహేష్, శంకర, జస్వంత్, నవీన్, హరి, జానకి రామ్, రెడ్డి శేఖర్, శివ కేశవ, రెడ్డి ప్రతాప్, రామాంజులు, శివ శంకర, రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



సుండుపల్లె మేజర్న్యూస్ : ఆనాటి ముద్దుబిడ్డ,స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న ఈస్ట్ ఇండియా కంపెనీ కుంపీని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు.జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ ఎల్వి రమణ ఆధ్వర్యంలో జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి బాల్య మిత్రునిగా,ప్రాణస్నేహితుడిగా,తలారిగా, సైన్యాధపతిగా,గొప్ప గొరిల్లా యుద్ధ యోధుడుగా, కుడిభుజంలా వుంటూ చిన్న,సన్నకారు,మధ్యతర రైతులను వడ్డే,బోయ,చెంచు, యానాదిలు పదివేల మంది సైన్యాన్ని పోగు చేసి సైన్యదిపతిగా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివరామనాయుడు, మండల క్లస్టర్ ఇంచార్జ్ , మోహన్ బాబు నాయుడు, గ్రామ అధ్యక్షుడు సుబ్బరామయ్య,బీసీ సెల్ అధ్యక్షులు మంగిర సురేష్ కుమార్,సింగిల్ విండో డైరెక్టర్ మాలపాటి సురేష్ నాయుడు, రాజంపేట అసెంబ్లీ ఐటీడీపీ అధ్యక్షులు వరుణ్,చిన్న,హరి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డివారిపల్లెలో పార్థివదేహానికి నివాళులర్పించిన బత్యాల



రైల్వేకోడూరు రూరల్ మేజర్న్యూస్ : రైల్వే కోడూరు మండలంలోని రెడ్డివారిపల్లి గ్రామ నివాసి అయిన కోలవల్లి సిద్దమ్మ అకాల మరణం చెందగా ఆదివారం వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్లకి లైఫ్ సర్టిఫికెట్స్ ప్రదానం

### రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ వెల్లడి




మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలో స్థానిక జీఆర్టీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఆదివారం ఏపీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశం అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి గౌరవాధ్యక్షులు డాక్టర్ వై.ఎస్.మునిరత్నమయ్య,ఉ పాధ్యక్షుడు జగన్మోహన్,కోశాధికారి ఉస్మాన్ సాహెబ్,మహిళా ప్రతినిధి సరస్వతమ్మ,ఆర్గనైజర్ జి.వి.నాయుడు హాజరయ్యారు.ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల లైబ్రరీయన్ అరుణచే లైఫ్ సర్టిఫికెట్స్ అందజేశారు.దీంతో ప్రభుత్వ విశ్రాంత పెన్షనర్స్ అరుణకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా బి.టి.కళాశాల పూర్వపు విద్యార్థి నరేష్ స్కూల్ లైఫ్ చిత్రం అద్భుతంగా నటించాడని ప్రశంసించారు.సదరు యువకుడిని సీనియర్ సిటిజన్ల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.బిసెంట్ సెంటినరీ ట్రస్ట్ ఈసీ సభ్యులు రవికుమార్,మరసం కార్యదర్శి యుగంధర్ ఆచారిలు నటుడు నరేష్ ని ఘనంగా సన్మానించారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ నాయకులు ధనలక్ష్మీ,నాగరాజు,సుధ,తిమ్మయ్య పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ,శరీర దృఢత్వానికి దోహదపడతాయి

### టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



నందలూరు మేజర్ న్యూస్: నందలూరు మండలం కుంపునిపురం గ్రామంలో వెలిసిన బోగా ఆంజనేయస్వామి తిరుణాల సందర్భంగా ఈనెల 11 తారీకు నుండి 26 నా ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నారు టోర్నమెంటును ఆదివారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, సింగిల్ విండో అధ్యక్షులు పసుపులేటి ప్రవీణ్ కుమార్ , మండల కో క్లస్టర్ ఇంచార్జ్ చుక్క యానాదిలు, తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రెడ్డి శేఖర్లు, ప్రారంభించారు, ఈ టోర్నీకి మొదటి బహుమతి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, రెండో బహుమతి బూత్ కన్వీనర్ గణపతి భాస్కర్ అందజేయనున్నారు ఈ సందర్భంగా ఇరుజట్లను పరిచయం చేసుకొని అనంతరం రిబ్బన్ కట్ చేసి, ట్రాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలు పేకాట, కోడి పందాలు జూతాల వైపు వెళ్లకుండా క్రీడలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కమిటి నిర్వహణ నిర్వాహకులను అభినందించారు . క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని శరీరం దృఢంగా ఏర్పడుతుందని అన్నారు.గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలన్నారు . ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక గుర్తింపు ఇస్తుందని రాష్ట్రంలో క్రీడలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సహిస్తున్నారని అన్నారు . ఈ టోర్నీలో పాల్గొన్నవారు బూత్ కన్వీనర్ గణపతి భాస్కర్, గ్రామ టిడిపి ఉపాధ్యక్షురాలు మహేశ్వరి, బూతుకో కన్వీనర్ చెరువుపల్లి హరి, క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు శ్రీనివాసులు, శివకృష్ణ ,రామయ్య చెన్నయ్య ,ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైవే రహదారి మరమ్మత్తులు మరియు వెంకటాద్రి రైలు నిలుపుదల కొరకు వినతి



నందలూరు మేజర్ న్యూస్: వాకర్స్ క్లబ్ సభ్యులు బృందం ఆదివారం బిజెపి రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ సాయి లోకేష్ కుమార్ ని కలిసి ప్రస్తుత పుల్లంపేట నుండి రేణిగుంట వరకు రహదారి పనులు జరుగుతున్నట్లుగా..రాజంపేట నుండి కడప వరకు ఉన్న రహదారి తీవ్రంగా ప్రయాణానికి ఇబ్బంది కరంగా గుంతలతో నిండి ఉన్నందున ప్రజా అవసరాల దృష్ట్యా ప్రస్తుతం ఉన్న రహదారిపై అదనపు లేయర్లను వేయుటకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించవలసినదిగా కోరుతూ ఈ మార్గంలో నిత్యం రద్దీతో కూడుకున్న శ్రీ సౌమ్యనాథ స్వామి ఆ లయం మరియు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయం ఉన్నాయని, అలాగే నిత్యం వ్యాపార సముదాయాలతో ఉంటున్న మాధవరం చేనేత పరిశ్రమలు మరియు కేంద్ర ప్రభుత్వ సంస్థ ఫ్యూయల్ ట్యాంకులతో భాకరాపేట వద్ద ఉన్నాయని వీటి దృష్ట్యా ప్రయాణికులు మరియు వ్యాపారవర్గాల ప్రయోజనాల కొరకు రహదారి మరమ్మత్తులు తక్షణం చేయించవలసిన అవసరం ఉన్నదని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అలాగే నందలూరు మండల ప్రజానీకానికి ఎప్పటినుండో హైదరాబాద్ అవసరాల దృష్ట్యా వెంకటాద్రి రైలుతో అనుబంధం ఉండేదని, ఈ రైలు నందలూరు లో స్టాపింగ్ ఏర్పాటు చేయించినచో మండల ప్రజల అవసరాల కొరకు ఉపయోగపడుతుందని కావున రైల్వే శాఖ వారి దృష్టికి తీసుకుని వెళ్లి వెంకటాద్రి ఎక్స్ప్రెస్ నందలూరులో నిలుపుదల చేయించగలరని గౌరవనీయులు సాయి లోకేష్ ని కోరడం జరిగింది. తదుపరి నందలూరు వాకర్ క్లబ్ సభ్యుల వినతులను వారు సావధానంగా తెలుసుకొని సానుకూలంగా స్పందించి తదుపరి చర్యల కొరకు తన వంతు ప్రయత్నం తప్పక చేయగలనని హామీ ఇవ్వడం తో ఈ సందర్భంగా సాయి లోకేష్ కి వాకర్స్ క్లబ్ తరపున ధన్యవాదాలు తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్నెం. రామ మోహన్, కుర్రా. మణి యాదవ్, ఉప్పుశెట్టి.సుధీర్, మోడపోతుల రాము, గంధం గంగాధర్, దాసరి. వెంకటరమణ,గండికోట కృష్ణ కుమార్, గురు ప్రసాద్, పాటూరు రమేష్, సుధాకర్ , గుండు సురేష్, యంబలూరి ప్రదీప్, తీగలకుంట వెంకటేష్, రాఘవ, బద్రి రమేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో బీజేవైయం స్వామి వివేకానంద యూత్ 5కె రన్ కాంపిటీషన్లో మొదటి స్థానం సాధించి బంగారు పథకం సాధించిన పి.ఎస్.శివమల్లి రెడ్డి




**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్:** 5 కె. రన్ కాంపిటీషన్ లో వైయస్సార్ కడప జిల్లా అమ్మాయి పి.ఎస్. శివమల్లిరెడ్డి గోల్డ్ మెడల్ సాధించింది. జనవరి 11 వతేది ఆదివారం తిరుపతి లో స్వామి వివేకానంద యూత్ పేరిట బి జె యం వారు నిర్వహించిన 2వ ఎడిసన్ జరిగిన 5 కె. రన్ 2026 పోటీలలో మొదటి స్థానం వై ఎస్ ఆర్ కడప జిల్లా సింహాద్రిపురం మండలం దిద్దకుంట గ్రామానికి చెందిన పెద్ద సోమప్పగారి భాస్కర్ రెడ్డి, సావిత్రిల కుమార్తె శివమల్లి రెడ్డి ఓపెన్ క్యాటగిరి 5 కిలోమీటర్ల పరుగు పందెంలో మెడల్ గెలుచుకుంది. ప్రముఖులు అభినందనలు తెలిపారఓపెన్ క్యాటగిరవైయస్సార్ కడప జిల్లా అమ్మాయి పి.ఎస్. శివమల్లిరెడ్డి కడప జిల్లా సింహాద్రిపురం మండలం దిద్దకుంట గ్రామానికి చెందిన పెద్ద సోమప్ప గారి భాస్కర్ రెడ్డి, సావిత్రి ల కుమార్తె శివమల్లిరెడ్డి ఐదు కిలోమీటర్ల పరువు పందెంలో బంగారు పథకం సాధించింది. శివమల్లిరెడ్డి బంగారు పతకం సాధించిన పట్ల పలువురు మేధావులు రాజకీయ నాయకులు, అధ్యాపకులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. శివమల్లి రెడ్డిని అభినందించిన అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి.

# అట్టహాసంగా పుల్లంపేట ప్రీమియర్ లీగ్

### క్రీడలతో మంచి వాతావరణం



**పుల్లంపేట, మేజర్‌న్యూస్:** క్రీడలకు పుట్టినిల్లు అయిన పుల్లంపేట ఎస్వీబీ డి క్రీడా మైదానంలో అట్టహాసంగా పుల్లంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మొదటి బహుమతి స్పాన్సర్ సుధాకర్ రెడ్డి, నేటి దినపత్రిక సూర్య బ్యూరో ఇంచార్జి రామ సుబ్బారెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మంచి వాతావరణం ఏర్పడుతుందని, ప్రతి ఏడాది సంక్రాంతికి పుల్లంపేటలో క్రికెట్ పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉంటుందని, దాదాపు పది రోజులపాటు మంచి వాతావరణంలో జిల్లాస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చక్కని క్రీడా స్ఫూర్తితో పోటీలు నిర్వహించడం, అందుకు నిర్వాహకులు ఎంతో కష్టపడి మైదానాన్ని సిద్ధం చేసి, పండుగ వాతావరణం లో పుల్లంపేట ప్రజలతోపాటు క్రీడాకారులకు కూడా మంచి క్రీడా విందును ఇచ్చేందుకు చేస్తున్న ప్రయత్నం నిజంగా అభినందనీయమని వారు తెలియజేశారు. మొదటిరోజు జరిగిన పోటీలు హోరా హోరీగా జరిగాయి.



# ఎర్రగుంట్ల అభివృద్ధికి రాజకీయ గ్రహణం

**పీఠం ఒకరిది**

**అధికారం మరొకరిది**

**పుర ప్రజలకు కనీస సౌకర్యాలు కరువే**

**అభివృద్ధి కాగితాలకే పరిమితం**




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిన ఎర్రగుంట్ల అభివృద్ధికి నోచుకోవడం లేదు. చుట్టూ సముద్రం ఉన్న గుక్కెడు తాగునీరు కరువైనట్లుగా ఎర్రగుంట్ల పురపాలిక ప్రజలు కనీస సౌకర్యాలకు కూడా నోచుకోవడం లేదు. వర్షాకాలం పట్టణంలోని అనేక ప్రాంతాలు జలమయం గా మారుతాయి. రోజుల తరబడి వర్షపు నీరు నిలిచి ఆయా ప్రాంతాల నివాసితులు నడిచి వెళ్లేందుకు కూడా వీలు లేని వీధులు అనేకం ఉన్నాయి. పట్టణములో మురుగు కాలువల వ్యవస్థ లేదు. ఈ కారణంగా కడప-తాడిపత్రి జాతీయ రహదారి సైతం ధ్వంసం అవుతోంది. సిమెంటు రోడ్లు వీధి దీపాలకు నోచుకోని వీధులు చాలా ఉన్నాయి. మంచినీరు వారానికి ఓ రోజు ఇలా చెప్పుకుంటే బోలెడు ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ప్రజలు ఆశించిన స్థాయిలో ఎర్రగుంట్ల అభివృద్ధి సాధించలేకపోవడం వెనుక రాజకీయ గ్రహణం కారణమని పరిశీలకుల అభిప్రాయం. ఎర్రగుంట్ల గ్రామపంచాయతీ 2012లో నగర పంచాయతీ గా మారింది. నాటి రెండు దఫాలు మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. 2014లో జరిగిన మొదటిసారి ఎన్నికల్లో 20 కౌన్సిల్ స్థానాలకు గాను ఏకంగా 18 స్థానాల్లో వైసిపి విజయకేతనం ఎగురవేయగా టిడిపి రెండు స్థానాలతో సరిపుచ్చుకుంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన ముసలయ్య చైర్మన్ గా వ్యవహరించారు. 2014లో రాష్ట్రంలో అధికారములో కి వచ్చిన టిడిపి నాయకులు ఇక్కడి ఎనిమిది మంది కౌన్సిలర్ల ను తమ వైపు తిప్పుకుంది. అప్పట్లో ఇక్కడ రాజకీయ అనిచిత పరిస్థితి నెలకొంది. 2019లో పుర పాలికకు రెండవ దఫా ఎన్నికలు జరుగగా మొత్తం 20 స్థానాలు వైసీపీ పరం అయ్యాయి. సీనియర్ రాజకీయ నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి తనయుడు హర్షవర్ధన్ రెడ్డి చైర్మన్ అయ్యారు. ప్రస్తుతం ఆయనే చైర్మన్ గా ఉన్నారు. కానీ ఈయన ఏడాది క్రితం వైసీపీకి రాజీనామా చేసి స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తో సఖ్యతతో వ్యవహరిస్తున్నారు. చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి అధికారికంగా ఏ పార్టీలో చేరక పోయినప్పటికీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి హాజరయ్యే కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఎర్రగుంట్ల పురపాలికలోని మిగిలిన 19 మంది కౌన్సిలర్లు వైసీపీలోనే ఉన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ పగ్గాలు కూటమి పార్టీల చేతికి వెళ్లి ఉండడంతో ఇక్కడి మున్సిపల్ పాలన ఆ పార్టీల నేతల చేతుల్లోకి మారింది. వైసిపి కౌన్సిలర్లు ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయారు. పురపాలికతో ఎలాంటి సంబంధం లేని ప్రజాప్రతినిధులు కానీ ప్రైవేటు వ్యక్తులు మున్సిపల్ పాలనను పర్యవేక్షిస్తుండడం వారు చెప్పిందే వేదం అన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తుండడం ఇక్కడి పరిస్థితికి అద్దం పడుతుంది. ఎర్రగుంట్ల పురపాలికకు సమర్థవంతమైన నాయకత్వం కరువైందని చెప్పవచ్చు. పురపాలిక ఏర్పాటు నాటి నుండి రాజకీయ గ్రహణాలతోనే ఎర్రగుంట్ల అభివృద్ధి కుంటుపడిందని పలువురి వాదన.

# స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### -ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు -బీసీ సంక్షేమ సంఘం నాయకులు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న గొప్పతనాన్ని అందరికీ చాటి చెప్పాలని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఎర్రగుంట్ల బీసీ సంఘం నాయకులు రాధాకృష్ణ, జంగం భాస్కర్, గోపాల్ లు అన్నారు. ఆదివారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో బీసీ, వడ్డెర కులస్తుల ఆధ్వర్యంలో వడ్డే బాబన్న 219 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత తొలి స్వాతంత్ర్య సంగ్రామానికి పదేళ్ల ముందే బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు చేసిన వడ్డే ఓబన్న వీరత్వానికి మారుపేరు అని కొనియాడారు . స్వాతంత్ర సమరయోధుడు శ్రీ ఒడ్డె ఓబన్న 1807 జనవరి 11వ తేదీన రాయలసీమలోని రేనాడు ప్రాంతంలో జన్మించారని ఆ ప్రాంత బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ అధీనంలో ఉన్నప్పుడు 1846 లో సాయుద పోరాటం జరిగింది. ఉయ్యాలవాడ నరసంహారెడ్డి ప్రధాన సహచరడిగా 5 వేల మందికీ సైన్యాధ్యక్షుడి గా వుండి వడ్డే ఓబన్న బ్రిటిష్ వారిపై విరోచితా పోరాట యుద్దాలు చేసారని అన్నారు.చివరిగా 1846 లో జరిగిన జగనాథ కొండ యుద్ధంలో ఓబన్న వీర మరణం పొందారని వారు తెలిపారు. ఓబన్నగారి ఆదర్శంగా తీసుకోని బిసిలు మనమేంతో మనకంత అంటూ తమ హక్కులకై పోరాడాలని అప్పుడే బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, బాబు, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, మహేష్, చిరంజీవి, గుర్రప్ప, సుబ్రహ్మణ్యం, హుస్సేన్, శ్రీనివాసులు, బాల వెంకటేశు, ప్రసాద్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో జనసేన పార్టీలోకి భారీ చేరికలు

**జనసేన ఒక సాధారణ రాజకీయ పార్టీ కాదు**

**ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన శక్తి**

**పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**

**ఒంటిమిట్టలో జనసేనలోకి భారీ చేరికలు**

**జనసేన పార్టీ ఒక శక్తి: అతికారి కృష్ణ**



ఒంటిమిట్ట,మేజర్ న్యూస్: రాజంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీకి రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణకు నిదర్శనంగా ఒంటిమిట్ట మండలంలో ఆదివారం భారీ చేరికలు జరిగాయి. రాజంపేట జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణ ఆధ్వర్యంలో మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో పలువురు యువకులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల నాయకులు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అతికారి కృష్ణ మాట్లాడుతూ "జనసేన ఒక సాధారణ రాజకీయ పార్టీ కాదూ అది ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన ఒక శక్తి" అని స్పష్టం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా జనసేన పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ ప్రజల్లోకి బలంగా చొచ్చుకుపోయి ప్రత్యేకమైన విశ్వాసాన్ని సంపాదించుకుందని, ముఖ్యంగా యువత, రైతులు, మహిళల్లో పార్టీకి విశేష ఆదరణ లభిస్తోందని ఆయన అన్నారు. ప్రజల కష్టాలు, ఆశయాలను నేరుగా అర్థం చేసుకునే నాయకత్వం జనసేనకే సాధ్యమని వ్యాఖ్యానించారు. పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ సారథ్యంలో జనసేన పార్టీ మరింత పటిష్టంగా ముందుకు సాగుతూ, రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే స్థాయికి చేరుకుంటోందని తెలిపారు. రాబోయే రోజుల్లో రాజంపేట నియోజకవర్గంలో పార్టీని గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు బలోపేతం చేస్తామని వెల్లడించారు. జనసేన సిద్ధాంతాలు, లక్ష్యాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, బాధ్యత కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిత్యానంద రెడ్డి. కిరణ్ స్వామి. మల్లేశ్వర్ రెడ్డి అయ్యు వారయ్యా. నారాయణ. మధు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీలో చేరిన వారికి శాలువాలతో సత్కరించారు.

## రాజధాని పై జగన్ అవివేక వ్యాఖ్యలు ఇకనైనా మానుకోవాలి --- మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: రాజధాని పై జగన్ అవివేక వ్యాఖ్యలు ఇకనైనా మానుకోవాలని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గత 2014--19 మధ్య టిడిపి ప్రభుత్వం అమరావతి ని రాజధానిగా ప్రకటిస్తే అంగీకరించిన జగన్, తర్వాత ఆయన పాలనలో మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడి నవ్యాంధ్ర ప్రదేశ్ ను రాజధాని రహిత రాష్ట్రం గా చేశారని, ప్రస్తుతం కూటమి పాలనలో శరవేగంగా రాజధాని పనులు జరుగుతున్న నేపథ్యంలో అమరావతి నదీ పరివాహక ప్రాంతమని, రాజధాని అనే పదం రాజ్యాంగం లో లేదని ఒకసారి, ముఖ్యమంత్రి ఎక్కడుంటే అక్కడే రాజధాని అని మాట్లాడటం అతని అవివేకానికి నిదర్శనమన్నారు. అంటే గతంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రివాల్ కొంతకాలం జైలులో వున్నారని, పాలన, అధికార యంత్రాంగం అక్కడ నుండే సాగాలా అని ప్రశ్నించారు. మద్రాసు ఐఐటి వారు అమరావతి ని రాజధానికి అనువైన ప్రాంతంగా తేల్చినా కూడా జగన్ విషం చిమ్మడం దారుణమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కూనపూరి రాము నాయుడు పాల్గొన్నారు.

## ముగిసిన రాయలసీమ సంగీత నృత్యోత్సవాలు




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో శ్రీనటరాజ కళాక్షేత్రం ఆధ్వర్యంలో ఆదివారం శివనర్తనహేల రాయలసీమ సంగీత నృత్యోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి మంజీర కూచిపూడి ఆర్ట్ అకాడమీ డైరెక్టర్, కళారత్న డాక్టర్ కెవీ.సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని వాటి ప్రాముఖ్యత వివరించారు. నిత్యం నాట్య సాధన చేస్తే ఉన్నత స్థానాలు సిద్ధిస్తాయన్నారు. ప్రపంచంలో ఎన్నో నాగరికథలు పుట్టి వెలిగి తరువాత కాలగర్భంలో కలిసిపోయాయన్నారు. భారతీయ హైందవ సంస్కృతి సాంప్రదాయాలు సనాతన సాంప్రదాయమని ఇప్పటి దాకా మిగిలి ఉంది అంటే కేవలం కళల ద్వారానే అన్నారు. కళలను అదిరించి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. సీనియర్ న్యాయవాది సివి.సురేష్ పట్టణంలో సంగీత నృత్య ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. నటరాజ కళాక్షేత్రం నాట్య గురువు, నాట్య విశారద మోహిద్దీన్ ఖాన్ మాట్లాడుతూ కళలు, కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రెండవ సారి ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. రాయలసీమలోని పలు ప్రాంతాలకు చెందిన దాదాపు 250 పైగా నృత్యకారులు పాల్గొన్నారు. కూచిపూడి, భరతనాట్యము, జానపదనృత్య విభాగాల్లో బృంద, వ్యక్తిగత నాట్య విభాగాల్లో నృత్యకారులు తమ నాట్య నైపుణ్యంతో అందిరిని అలంరించారు. నాట్య గురువులకు శివకరకంకణ, సంగీత రత్న. నృత్య రత్న అవార్డులు చిన్నారులకు శివపాదమంజరి అవార్డులు, జ్ఞాపిక, ప్రశంశా పత్రంతో సత్కరించారు. అనంతపురానికి చెందిన శ్రీ గురు కృప సంగీత నృత్య కళానికేతన్ నాట్యగురువు డాక్టర్ పట్నం. శివప్రసాద్కు అనంత నాట్య మాణిక్యం, కడపకు చెందిన ఎం.స్పందనకు మణిమేఖల బిరుదును అందించి సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్, శారదా కళాశాల కరస్పాండెంట్ సురేష్ బాబురెడ్డి, బయపురెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీవిద్య కరస్పాండెంట్ శ్రీకాంత్రెడ్డి, పలు ప్రాంతాలకు చెందిన నాట్యగురువులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

# ఐకమత్యంతో మాజీ సైనికుల హక్కులను సాధించుకుందాం

**- మాజీ సైనికులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలి - మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు విజ్ఞప్తి**



మదనపల్లె,మేజర్ న్యూస్ : మాజీ సైనికులు సంక్షేమ సంఘం అన్నమయ్య మదనపల్లి జిల్లాకు సైనిక్ వెల్ఫేర్ ఆఫీసు కార్యాలయానికి స్థలం,సైనికుల ఆరోగ్యభద్రత కోసం ఈసిహెచ్ఎస్ కు స్థలం కేటాయించడంతోపాటు స్పర్ష్ కేంద్రానికి స్థలం కేటాయించాలని అన్నమయ్య మదనపల్లి జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అన్నమయ్య జిల్లా మాజీ సైనికుల సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలో ఏవిధంగా అయితే జిల్లా కేంద్ర కార్యాలయాలు ఉన్నాయో అదేవిధంగా మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం వారి సంక్షేమానికి సంబంధించి కార్యాలయాలకు స్థలాలను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన మాజీ సైనికులు అందరు,అన్ని సంఘాలు సమన్వయంతో కలిసి ఉంటే సమస్యలనుపై పోరాడి హక్కులను సాధించుకోవడానికి మార్గం సులభంగా ఉంటుందన్నారు.మదనపల్లెలో గడిచిన 50 సంవత్సరాల క్రితం సైనిక్ భవనకు స్థలం కేటాయించారని అయితే తాము నిబంధనలకు విరుద్ధంగా నడుచుకున్నామన్న నెపంతో రెవెన్యూ అధికారులు కేటాయించిన ఆరు సెంట్లు స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారని,దీనిపై తిరిగి తాము హైకోర్టుకు వెళ్లి కేసు విజయం సాధిస్తే దానిపై రెవెన్యూ అధికారులు మళ్ళీ అపిల్ కి వెళ్లి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై ఇప్పుడు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో కేసు పెట్టి పోరాడుతున్నట్లు వెల్లడించారు.రెవెన్యూ అధికారులు మాజీ సైనికుల సైనిక్ భవనానికి కేటాయించిన స్థలంపైన తరచు కేసులుపై ముందుకు వెళ్తూ ఇబ్బందులకు గురిచేయడం ఎంత మాత్రం సబబు కాదని హితవు పలికారు.కాగా మరోవైపు కబ్జాదారులు రాజకీయ అండదండలతో యదేచ్ఛగా కోట్ల రూపాయల భూములు కొల్లగొడుతున్న వారివైపు చూసే సాహసం కూడా చేయలేదని విమర్శించారు.దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన సైనికులపైన రెవెన్యూకు ఎందుకు వివక్ష అని నిలదీశారు.మాజీ ఎమ్మెల్యే వివాదాస్పద భూమి విషయంలో తాను రాజీ పడేందుకు 50 లక్షల రూపాయలు డబ్బులు డిమాండ్ చేసినట్లు వారు చేసిన ఆరోపణలపై తీవ్రంగా స్పందిస్తూ తరిగొండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో తాను ఎలాంటి ప్రలోభాలకు లొంగలేదని,డబ్బులు అడగలేదని ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.దీనిపై వాస్తవం అంటే మీరు కూడ ముందుకు రావాలని కోరారు.మాజీ సైనికులకు చెందిన వివాదాస్పదంగా ఉన్న స్థలం కోట్ల రూపాయలు విలువ చేస్తుందని,50 లక్షల రూపాయలు అనేది పెద్ద అంశమే కాదని విమర్శలను తిప్పి కొట్టారు.ఎట్టి పరిస్థితుల్లో నూ ఆ భూమి విషయంలో వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు.మాజీ సైనికులకు సంబంధించిన ఏ అంశంపైన కూడ వెనకడుగుమని ఎంతవరకు అయినా పోరాడేందుకు ముందుకు సాగుతామన్నారు.ఇటీవల కాలంలో మాజీ సైనికులపై పోలీసు రెవెన్యూ అధికారులు వేధింపులు అధికమయ్యాయని వీటిని ప్రశ్నిస్తే తమపైనే కేసులు నమోదు చేయటం పరువు నష్టం దావాలు వేయడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు.అయినా సమస్యలపై పోరాటాలు మాత్రం ఆపవమన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి తంబళ్లపల్లి,పీలేరు,పుంగనూరు నియోజకవర్గాల్లోని మాజీ సైనికుల సంఘాలకు సంబంధించిన నాయకులు సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోవద్దు

**- అపరిచిత వ్యక్తులకు సమాచారం ఇవ్వొద్దు - జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచనలు**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : సంక్రాంతి సంబరాల వేళ,ప్రజల ఆశను పెట్టుబడిగా మార్చుకొని రెచ్చిపోతున్న సైబర్ మాయగాళ్ల వలలో పడొద్దని,సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ హెచ్చరించారు.ఈ మేరకు ఆదివారం విలేకర్లతో మాట్లాడారు.పండుగ ఆఫర్లు,ఉచిత గిఫ్ట్ కార్డులు,భారీ డిస్కౌంట్ల పేరుతో సోషల్ మీడియాలో తిరుగుతున్న సందేశాలను నమ్మి క్లిక్ చేస్తే బ్యాంక్ ఖాతాలు ఖాళీ అవుతాయన్నారు. ఆకర్షణీయమైన లింకులే ప్రధాన ఆయుధాలు పండుగ వేళ ఆన్‌లైన్ షాపింగ్,ట్రావెల్ బుకింగ్‌లు ఎక్కువగా ఉంటాయన్న విషయాన్ని పసిగట్టిన కేటుగాళ్లు,పేరున్న కంపెనీల పేర్లతో నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి నేరాలకు పాల్పడుతున్నారన్నారు.సంక్రాంతి స్పెషల్ గిఫ్ట్,లిమిటెడ్ టైమ్ ఆఫర్ అంటూ వాట్సాప్ ద్వారా వచ్చే లింకులను క్లిక్ చేస్తే మొబైల్‌లో మాల్‌వేర్ ఇన్‌స్టాల్ అవుతుందని,తద్వారా ఫోన్ గూఢచారిలా మారి వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలిస్తుందని వివరించారు.ముఖ్యంగా యాప్ డౌన్‌లోడ్ చేయమని పంపే ఏపికె ఫైల్స్ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులకు సమాచారం ఇవ్వొద్దు బ్యాంక్ అధికారులమని చెప్పినా,లక్కీ డ్రా వచ్చిందని ఫోన్ చేసినా పొరపాటున కూడా ఓటీపీ,పిన్ నంబర్,పాన్ కార్డు వివరాలు చెప్పకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. గోల్డెన్ అవర్ – 1930ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే స్పందించి,పోగొట్టుకున్న సొమ్మును వెనక్కి తెచ్చుకునేందుకు మోసం జరిగిన గంటలోపు 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.సకాలంలో సమాచారం ఇస్తే సాంకేతిక పరిజ్ఞానంతో నేరగాళ్ల ఖాతాలను స్తంభింపజేసి డబ్బును తిరిగి రప్పించే అవకాశం ఉంటుందన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు ముఖ్య సూచనలు తెలియని లింకులపై క్లిక్ చేయవద్దు.అధికారిక షాపింగ్ యాప్‌లు మాత్రమే వాడాలి.వ్యక్తిగత,బ్యాంక్ వివరాలు ఎవరికీ వెల్లడించకూడదు.సైబర్ నేరం జరిగిన వెంటనే '1930'కు ఫిర్యాదు చేయాలన్నారు.

# అఖిల భారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్ ..!

**పోటీలను ప్రారంభించిన అర్బన్ సీఐ లింగప్ప**



బద్వేల్ మేజర్ న్యూస్ : అఖిల భారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముందస్తు సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అడ్వాన్స్ లింగప్ప పోటీలను ప్రారంభించిన అనంతరం అర్బన్ సీఐ లింగప్ప క్రీడలతో యువతను ప్రోత్సహించి వారిలో స్ఫూర్తిని నింపాలని బద్వేలు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ లింగప్ప అన్నారు ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలురు హైస్కూల్లో అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్. లింగప్ప, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లి జగన్మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐ లింగప్ప మాట్లాడుతూ ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా ఏర్పాటుచేసిన ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం సంతోషకరమని క్రీడల ద్వారా యువతలో మంచి ఉత్తేజాన్ని నింపుటకు దోహదపడతాయని వారన్నారు, అనంతరం డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువతకు శారీరకంగా మంచి నడవడికకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన అఖిలభారత రెడ్డి సంఘం కమిటీకి అభినందనలు తెలిపారు అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు,నాగెండ్ల వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు నరసింహారెడ్డి లు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన దాతలు చంద్రగిరి ప్రహ్లాద రెడ్డి, పెద్దిరెడ్డి విజయ నరసింహారెడ్డి, దేవి రెడ్డి తులసి రెడ్డి, ఎర్రం రెడ్డిలకు, పోటీలు అడుటకు సహకరించిన బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూన్నామన్నారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన వారికి, బద్వేల్ పట్టణానికి చెందిన నంది పల్లె సుభాన్ టీంకు ప్రథమ, బద్వేల్ బాలుర హై స్కూల్ కు చెందిన టీంకు ద్వితీయ, సిక్స్ స్టార్ సాయి టీం,తృతీయ బహుమతులను అఖిలభారత రెడ్డి సంఘం బద్వేలు సభ్యుల చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి విజయ నరసింహారెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, సరస్వతి, జిల్లా కార్యదర్శి మాచూపల్లి వెంకటకృష్ణారెడ్డి నియోజకవర్గ ఉపాధ్యక్షులు వెంకట శివారెడ్డి, బద్వేలు మండల అధ్యక్షులు బిజువేముల రమణారెడ్డి, పట్టణ ప్రజలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణలో జనసేన యువనాయకులు సునీల్ కుమార్



చిట్వేలి మేజర్ న్యూస్ తిరుపతి జిల్లా చిట్వేలి మండలం మూల రోడ్డు దగ్గర స్వాతంత్ర సమరయోధుడు వడ్డీ రఓబన్న, విగ్రహావిష్కరణ కార్యక్రమానికి చల్లా జయకర్, పిలుపుమేరకు జనసేన యువ నాయకులు ఆనాల సునీల్ కుమార్, హాజరు కావడం జరిగింది ఆయన మాట్లాడుతూ మొదట స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, కి ఆప్త మిత్రుడు గా స్వతంత్ర సంగ్రామంలో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వడ్డే ర ఓబన్న, జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపించడం నిజంగా ఆయనకు ఎంత విలువ ఇస్తున్నారన్నది అర్థమవుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు పగడాల శివకుమార్ పాల్గొన్నారు

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండల కేంద్రంలోని మూడు రోడ్లు కూడలిలో ఆదివారం వడ్డే ఓబన్న జయంతిని మండలంలోని వడ్డెర నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పాలభిషేకం చేశారు. భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి దేశం గర్వించదగ్గ మహానీయుడు వడ్డే ఓబన్న చిరస్మరణీయుడని మండల వడ్డెర సంఘ నాయకులు కొనియాడారు.వడ్డే ఓబన్న అమర్ రహే నినాదాలతో హోరెత్తించారు. వడ్డే ఓబన్న స్ఫూర్తితో వడ్డెర జాతి బిడ్డలు విద్య తోబాటు అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడవాలని వక్తలు సూచించారు.బ్రిటిష్ పాలకుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి పోరాడిన వీరుడు వడ్డే ఓబన్న అన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, వడ్డెర కులస్తులు కృష్ణమూర్తి, నాగమల్లప్ప,భాస్కర్, శ్రీనివాసులు,రమణ, హరీష్, రమేష్, అమర, రామాంజులు, విజయ్, ఉదయ్ కుమార్, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

## లయన్ కుర్ర మణి యాదవ్‌ని సన్మానించి లయన్ సభ్యులు



నందలూరు మేజర్ న్యూస్: మానవ సేవే మాధవ సేవకు దక్కిన గౌరవ డాక్టరేట్ గాను తోటి లయన్ సభ్యులు మరియు మండల ప్రజలు లయన్ కుర్ర మణి యాదవ్ ని ఆదివారం శ్రీ కృష్ణ గీత మందిరం లొ లయన్స్ క్లబ్ మరియు వాకర్స్ క్లబ్ మెంబర్స్తౌడాక్టర్.జయభాస్కర్ గారు,కొత్తపల్లి రాజాచారి,గురు ప్రసాద్, మోడపోతుల రాము ,రవి శంకర్, గంధం గంగాధర్ నాయకులు, గుండు సురేష్ , ధర్మ తేజ ,శంకరాతదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్.కర్రా మణి యాదవ్ మాట్లాడుతూ నందలూరు ప్రజలకు నా తల్లి తండ్రులకు కృతజ్ఞుడిని ఎల్లప్పుడు ఇదే విదంగా సేవా కార్యక్రమాలలో పాల్గొంటానని ఆయన అన్నారు.

# ఘనంగా నాగిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల శతాబ్ది ఉత్సవాలు

నందలూరు మేజర్ న్యూస్: మండలం లో గల :నాగిరెడ్డిపల్లె గ్రామంలో 1926లో స్థాపించబడిన పాఠశాల నేటికి అనగా 2026వ సంవత్సరానికి 100 సంవత్సరాలు పూర్తిచేసుకొన్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సీపీ రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి మరియు నందలూరు మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయ భాస్కర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి ఇరువురు మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల కి వంద సంవత్సరాలు చరిత్ర ఉందని ఇందులో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్నారని ఆనాటి ఉపాధ్యాయుల క్రమశిక్షణ ఇందుకు కారణమని ఇప్పటి ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పట్ల అంకితభావాన్ని కలిగి ఉండాలని అన్నారు. పూర్వ విద్యార్థులు తమ తమ గురువులను సత్కరించుకొని పాదాభివందనం చేసుకున్నారు ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులందరూ హాజరైనట్లు చేసిన హెడ్మాస్టర్ కృపానందం కి పూర్వ విద్యార్థులందరూ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. పండగ వాతావరణం తలపించిన శతాబ్ది ఉత్సవాలు సంక్రాంతి పండుగను తలపించింది. ఈ




కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ నాగయ్య, కర్నూల్ డి.యఫ్. ఓ. అవినాష్, మాజీ ఏజిపి షమీవుల్లా ఖాన్,, త్రీనాథ్, న్యాయవాది శివారెడ్డి, విశ్వనాథ్,అనుదీప్, కలీం, జుల్ఫికర్, దండు నాగేశ్వరావు, పల్లె మాధవి, జెట్టా రవి, గాడి సుబ్బారెడ్డి, కార్యక్రమానికి హాజరైన వారికి భోజన సౌకర్యాన్ని కల్పించిన మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డికి పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# ఉపాధిహామీ పథకంపై కేంద్ర ప్రభుత్వ వైఖరి నశించాలి

**- విబిజి - రామ్ జి బిల్లును వెంటనే ఉపసంహరించాలి**
**- ఉపాధిహామీ చట్టానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తాం**
**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ స్పష్టం**

మదనపల్లె,మేజర్ న్యూస్ : మహాత్మాగాంధీ ఉపాధిహామీ చట్టం సవరణలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాటం సాగిస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ తెలిపారు.ఈ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించే వరకు పోరాటం సాగుతుందని స్పష్టం చేశారు.ఆదివారం మదనపల్లె అంబేద్కర్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజనఅబశ్రీశ్రీ విభాగం అధ్యక్షుడు కొండుపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తమిళనాడు,పాండిచ్చేరి,అండమాన్ నికోబార్ రాష్ట్రాల కో-ఆర్డినేటర్ మరియు పుంగనూరు ఇన్చార్జ్ డాక్టర్ జి.మురళిమోహన్ యాదవ్,పీలేరు ఇన్చార్జ్ బి.సోమశేఖర్ రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర వైస్ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె.బాషా,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సురేంద్ర రెడ్డి,మస్తాన్ రెడ్డి,సమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలను రద్దు చేయాలన్నారు.చట్టబద్ద హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.యుపిఎ ప్రభుత్వం తీసుకొచ్చినఅబశ్రీశ్రీ మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌలిక స్వభావాన్ని కేంద్ర ప్రభుత్వం మారుస్తుండడం దుర్మార్గమన్నారు.వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (విబి-జి రాం జి) పేరుతో ఉపాధి హామీ పథకానికి రాంరాం పలకనుందన్నారు.రాజ్యాంగం లో పనిహక్కుగా ఉన్న పాతచట్టాన్ని మార్చి సాధారణ పథకంగా అమలు చేయనుండడం పథకాన్ని నీరుగార్చడమేనన్నారు.వ్యవసాయ కార్మికుల డిమాండుని బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చేసి అవసరాన్ని బట్టి పనులు పెట్టడమంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు.కొత్త పథకంలో పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు.వ్యవసాయ పనులు రద్దీగా



ఉండే సమయాల్లో 60 రోజుల ఉపాధిని నిలుపుదల చేయడం వల్ల అత్యంత అవసరమైన సమయాల్లో గ్రామీణ కార్మికులకు పని నిరాకరించబడుతోందని వివరించారు.తద్వారా వారిని కొద్దిమందిగా ఉండే భూస్వాములపై ఆధారపడేలా చేయడం గర్హనీయమన్నారు.ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందని చెప్పారు.అంతేకాకుండా మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచడం విడ్డూరంగా ఉందన్నారు.ఇప్పటివరకు కేంద్రం ఇస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేలకోట్ల అదనపు భారం వేస్తున్నారని తెలిపారు.కొత్త పథకం ప్రకారం ఖర్చును ముందుగా రాష్ట్రాలు భరించాల్సి ఉంటుందన్నారు.ఆ తర్వాత కేంద్రం తిరిగి ఆ సొమ్మును రాష్ట్రాలకు చెల్లిస్తామని చెబుతుందన్నారు.గ్రామీణులకు మేలు చేసే పథకం పేరులో గాంధీ పేరుని తొలగిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి, మునిస్వామినాయక్, రాఘవ, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రిటిష్ వారి వెన్నుల్లో వణుకు పుట్టించిన రేనాటి వీరుడు వడ్డే ఓబన్న



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధులు,రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆ మహనీయుని స్మృతికి భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా,మదనపల్లె కార్యాలయంలో ఘన నివాళులర్పించారు.సిపాయిల తిరుగుబాటుకు ముందే బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు వడ్డే ఓబన్న అన్నారు.ఈ సందర్భంగా బిజెపి రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన తొలి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నెముకలా నిలిచారన్నారు.ఆయన సాగించిన అలుపెరుగని పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను స్మరించుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్ర కుమార్ రెడ్డి,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్,పట్టణ అధ్యక్షులు పూల నాగరాజ,రూరల్ మండల అధ్యక్షులు తరిగొండ వెంకటరమణారెడ్డి,సీనియర్ నాయకులు బర్నేపల్లి రవికుమార్,పూల నాగరాజు,బొమ్మిశెట్టి గోకుల్,వల్లిగట్ల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అల్లసాని పెద్దన విగ్రహావిష్కరణ

**కొత్తపు రామ మోహన్ రెడ్డి వెల్లడి**



కడప టౌన్, మేజర్ న్యూస్: తెలుగులో తొలి ప్రబంధానికి శ్రీకారం చుట్టి రాయలసీమకు ఎనలేని కీర్తి తెచ్చిన 'ఆంధ్ర కవితా పితామహుడు 'అల్లసాని పెద్దన విగ్రహాన్ని ఈనెల 12వ తేదీ సోమవారం పెద్దన నడయాడిన ఎర్రగుంట్ల మండలం పెద్దన పాడు గ్రామం శివాలయంలో ఆవిష్కరిస్తున్నట్లు కొత్తపు రామ మోహన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, పెద్దన్న విగ్రహావిష్కర్తగా పంపాక్షేత్రం శ్రీ గోవిందానంద సరస్వతి స్వామి, గంగా చైతన్య కుమార్ రెడ్డి విగ్రహావిష్కర్తగా జిల్లా రెవిన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు, ఆంధ్ర కవితా పితామహుడు అల్లసాని పెద్దన (వ్యాస సంపుటి) పుస్తకావిష్కర్తగా 'మహా సహస్రావధాన స్థాపనాచార్య' డాక్టర్ మేడసాని మోహన్, ఆలయ చరిత్ర శిలాఫలకం ఆవిష్కర్తగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జి భాను ప్రకాష్ రెడ్డి, గౌరవ అతిథులుగా డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, జింకా సుబ్రహ్మణ్యం పాల్గొంటారని తెలిపారు.'పెద్దన జీవితం -సాహిత్యం 'అనే అంశంపై జరిగే శతాధిక కవి సమ్మేళన నిర్వాహకులుగా డాక్టర్ తవ్వా వెంకటయ్య,డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, 'స్వామి వివేకానంద జీవితం -సాహిత్యం' అనే అంశంపై పాఠశాల విద్యార్థులతో ఏర్పాటు చేసే క్విజ్ కు న్యాయ నిర్ణేత గా డాక్టర్ యాడికి శివ ప్రభాకర్ రెడ్డి విచ్చేయనున్నారన్నారని తెలిపారు.

## నిష్కళంక వ్యక్తిత్వానికి లాల్ బహుదూర్ శాస్త్రి ప్రతీక --- ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: నిష్కళంక వ్యక్తిత్వానికి లాల్ బహుదూర్ శాస్త్రి ప్రతీక అని ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీరాముల పేట లోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి యొక్క వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సరళ జీవితానికి, నిష్కళంక వ్యక్తిత్వానికి లాల్ బహుదూర్ శాస్త్రి ప్రతీక అని అన్నారు. భారత రాజకీయ చరిత్రలో ఆదర్శ నాయకుడిగా నిలిచారన్నారు. మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ మరణం తర్వాత దేశ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని , జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో వ్యవసాయం మరియు సైనిక బలాన్ని సమానంగా ప్రోత్సహించారని అయితే అనుకోకుండా 1966 వ సంవత్సరంలో సోవియట్ యూనియన్ లోని తాస్కెంట్ నగరంలో మరణించారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ రెండవ ప్రధాన మంత్రి గా పని చేసిన లాల్ బహదూర్ శాస్త్రి 1965 భారత్ పాకిస్తాన్ యుద్ధంలో భారత సైన్యాన్ని ధైర్యంగా నడిపించారని, ఆయనకు మరణానంతరం భారతరత్న పురస్కారాన్ని భారత ప్రభుత్వం ప్రకటించిందని అలాగే మహాత్మా గాంధీ సిద్ధాంతాలకు గాఢమైన అనుచరుడిగా పేరు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో వారాధి మధు, ప్రసాద్, బోగా గంగాధర్, షేక్షా వల్లి, రామ్ కుమార్, మౌళి, సుధాకర్, బాబా, రమణయ్య, ఓబులరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ కమలాపురం నియోజకవర్గ సమీక్ష సమావేశం




కమలాపురం మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు. అలాగే ఎం ఎస్ పి జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్య మాదిగ . జిల్లా ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి గుండాల ఈశ్వరయ్య, ఆదేశాల మేరకు కమలాపురం నియోజకవర్గం సమీక్ష సమావేశం జరిగినది ఈ సమావేశం ఎంపీడీవో ఆఫీస్ సభ భవనం నందు జరిగినది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు, నరసింహ మాదిగ, ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం గుండాల ఈశ్వరయ్య, మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడినటువంటి నాయకత్వం పూర్తిగా గ్రామాల్లో తన సమయాన్ని కేటాయించి గ్రామాల్లో కమిటీలు పూర్తిస్థాయిలో నిర్మాణం చేపడుతూ గ్రామాల్లో జరుగుతున్నటువంటి సమస్యల పైన అలా గ్రామ గ్రామస్తులను అడిగి తెలుసుకుంటూ గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే సమస్యల పరిష్కార దిశగా ఉన్నత అధికారులకు తెలియజేసి తగు న్యాయం జరిగే విధంగా చేస్తామని చెప్పడం జరిగినది. జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మానికింది వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నుకోబడిన నాయకత్వము పూర్తిగా గ్రామాలకు పరిమితమై గ్రామాల్లో జరుగుతున్నటువంటి రుతుమతులపైన ప్రజలకు వివరించాలని ఇతవు పలికారు. అలాగే ఎం ఎస్ పి అధికార ప్రతినిధి మాతయ్య మాదిగ మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగితే తమ దృష్టికి తీసుకొచ్చిన వెంటనే అధికారులు దృష్టికి తీసుకుపోయి న్యాయం జరిగేలాగా పోరాడుతామని హితోవు పలికారు. అలాగే ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ మాదిగ, మాట్లాడుతూ గ్రామాల్లో దాడులు గాని ఎటువంటి భూ ఆక్రమణలు జరిగినా గాని అధికారులు దృష్టికి తీసుకుపోయి వెనువెంటనే న్యాయం జరిగే క్రమంలో పూర్తిస్థాయిలో ఉద్యమము పోరాటం చేసి మీకు న్యాయం జరిగేలాగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి. వీరపునాయినిపల్లి మండలాధ్యక్షులు రామయ్య మాదిగ. ఎంఆర్పిఎస్. మండల అధ్యక్షులు విజయభాస్కర్ మాదిగ. ఎమ్మార్పీఎస్, వల్లూరు మండల అధ్యక్షులు సురేష్ మాదిగ. ఎమ్మార్పీఎస్. కమలాపురం మండల అధ్యక్షులు భరత్ కుమార్ మాదిగ, తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

## ఊటుకూరులో ఘనంగా ప్రారంభమైన అంకాలమ్మ ప్రీమియర్ లీగ్



రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ రాజంపేట మండలం ఊటుకూరులో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఊటుకూరు అంకాలమ్మ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఊటుకూరు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో పాల్గొనేందుకు ఊటుకూరు గ్రామం తరపున ఊటుకూరు యువత మలిశెట్టి పాండు, ఆకుల సుబ్బరాయుడు, మలిశెట్టి అశోక్ లు కెప్టెన్లుగా ఉంటూ టీమ్లను ఏర్పాటు చేసుకొని ఈ క్రికెట్ పోటీలలో పాల్గొన్నారు. ఇందులో మొదటి రౌండ్ లో విజయ్ లెవెన్స్ టీం వర్సెస్ అశోక్ లెవెన్స్ టీం లు తలపడగా ఇందులో అశోక్ లెవెన్స్ టీం విజయం సాధించింది. అలాగే రెండవ రౌండ్ లో అశోక్ లెవెన్స్ టీం మరియు పాండు లెవెన్స్ టీం లు తలపడగా ఇందులో కూడా అశోక్ లెవెన్స్ టీం విజయం సాధించింది. మూడవ రౌండ్ లో పాండు లెవెన్స్ టీం మరియు సుబ్బరాయుడు లెవెన్స్ టీం లు తలపడగా పాండు లెవెన్స్ టీం విజయం సాధించింది. చివరిగా నాల్గవ రౌండ్ లో సుబ్బరాయుడు లెవెన్స్ టీం, విజయ్ లెవెన్స్ టీం లో తలపడగా విజయ్ లెవెన్స్ టీం విజయం సాధించింది. విజయం సాధించిన వారికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా బహుమతులు అందజేసి ఫైనల్స్ లో విజయం సాధించిన వారికి చివరి రోజైన గురువారం నాడు ట్రోఫీలు అందజేయనున్నారు . ఈ పోటీల్లో యువకులు పోటాపోటీగా తలబడుతున్నారు. ఊటుకూరు యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అంకాలమ్మ ప్రీమియర్ లీగ్ పోటీలకు సహాయ సహకారాలు అందిస్తూ తన వంతుగా 10 వేల రూపాయలు నగదును రాజంపేట జనసేన పార్లమెంటు ఇన్చార్జి యల్లటూరు శ్రీనివాసరాజు అందజేసి ఊటుకూరు యువకులను ప్రోత్సహించారు. అదేవిధంగా ఊటుకూరు గ్రామ నుండి కొందరు యువత స్పాన్సర్లుగా మరి పోటీలను ప్రోత్సహిస్తూ తమ వంతుగా నగదు అందజేసి ఈ క్రికెట్ ప్రీమియర్ లీగ్ లను నిర్వహించుకోవడం అభినందనీయమని యల్లటూరు శ్రీనివాసరాజు ఊటుకూరు యువతను అభినందించారు.

## ఒంటిమిట్టను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తాం

### పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ - ఒంటిమిట్ట కేంద్రంగా సమగ్ర టూరిజం అభివృద్ధి ప్రణాళిక



ఒంటిమిట్ట,మేజర్ న్యూస్; ఒంటిమిట్టను కేంద్రంగా చేసుకుని ప్రాంతాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రామాలయ క్షేత్రంగా, ఆధ్యాత్మిక వైభవానికి నిలయంగా ఉన్న ఒంటిమిట్టను టూరిజం మ్యాప్‌లో ప్రత్యేక స్థానంలో నిలిపేలా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు. ఆదివారం హరిత హోటల్ ఒంటిమిట్టలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, హరిటూరిజం అంశాలను అనుసంధానం చేస్తూ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని చెప్పారు.

ఒంటిమిట్టకు ప్రత్యేక పర్యాటక గుర్తింపు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయం చుట్టూ రోడ్లు, పార్కింగ్, భక్తుల సౌకర్యాలు, వసతి గృహాలు, సమాచారం కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. పర్యాటకుల సంఖ్యను పెంచేలా ప్రత్యేక ప్యాకేజీలు, ఉత్సవాల ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా టూరిజం ఆధారిత కార్యకలాపాలు ప్రోత్సహిస్తామని చెప్పారు. పవన్ కళ్యాణ్‌పై ప్రశంసల జల్లు "ఎక్కడ నెగ్గాలో కాదూ ఎక్కడ తగ్గాలో తెలిసిన నాయకుడు పవన్ కళ్యాణ అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే నాయకత్వ శైలి పవన్ కళ్యాణ్‌దని ప్రశంసించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి చరిత్ర సృష్టించిన ఘనత జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజాస్వామ్యానికి కొత్త ఉత్సాహం వచ్చిందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు--పవన్ అత్యుత్తమ జోడీ రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయుడు--పవన్ కళ్యాణ్ అత్యుత్తమ జోడీగా పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. అనుభవం, దూరదృష్టి, ప్రజలపై అవగాహన కలిసిన ఈ నాయకత్వం రాష్ట్రానికి సుస్థిర పాలన అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి--సంక్షేమం రెండూ సమతుల్యంగా ముందుకు సాగుతున్నాయని అన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ఒంటిమిట్ట పర్యాటక అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, స్థానిక సంస్థలు, వ్యాపార వర్గాలు, స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ విధానాలకు ప్రజల మద్దతు ఉంటేనే లక్ష్యాలు సాధ్యమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఒంటిమిట్ట భవిష్యత్తు పర్యాటక పటంలో కొత్త వెలుగులు నింపబోతోందనే ఆశాభావం వ్యక్తమైంది.

## ధన్యవాద్ బైక్ ర్యాలీతో దద్దరిల్లిన మదనపల్లి పురవీధులు

### - మదనపల్లె జిల్లా ప్రకటించినందుకు కృతజ్ఞతలు - జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ హర్షం



మదనపల్లి రూరల్,మేజర్ న్యూస్ : మదనపల్లి కేంద్రంగా అన్నమయ్య జిల్లా కలను సాకారం చేయడంతో పట్టణమంతా ఉత్సాహోత్సాహాలతో మార్మోగిందని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ థంక్యూ పవన్ కళ్యాణ్ అంటూ మదనపల్లి పురవీధులు సందడి చేశాయన్నారు.మదనపల్లి జిల్లా కేంద్రంగా చేయాలని ఆరు సంవత్సరాలపాటు జనసేన పార్టీ చేపట్టిన నిరంతర పోరాటం ఫలితమిదేనన్నారు.2019 మే 31న మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ప్రారంభించిన ఉద్యమం ఎన్నో రూపాలలో కొనసాగిందని ఆయన గుర్తుచేశారు.లక్ష పోస్టు కార్డులు పంపడం,లక్ష సంతకాల సేకరణ చేయడం, నిరాహార దీక్షలు,రాస్తారోకాలు వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.అయితే ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జిల్లా కలకు రూపం లభించిందన్నారు.జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వమే ఈ కలను సాకారం చేసిందని,చంద్రబాబు నాయుడు,నరేంద్ర మోడీ ప్రభుత్వాల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.మదనపల్లి పట్టణంలో నిర్వహించిన ధన్యవాద్ బైక్ ర్యాలీ పట్టణ వీధులన్నింటినీ దాటుతూ అంబేద్కర్ సర్కిల్,టౌన్ బ్యాంక్ సర్కిల్,చిత్తూరు బస్టాండ్,బెంగళూరు బస్టాండ్,నీరుగట్టువారిపల్లి మీదుగా మళ్లీ పార్టీ కార్యాలయంలో ముగిసింది.ర్యాలీలో పాల్గొన్న నాయకులు మరియు కార్యకర్తలు బెంగళూరు బస్టాండ్ సర్కిల్,నీరుగట్టువారిపల్లి సర్కిల్ వద్ద పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు అమర్ నారాయణ,మదనపల్లి సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు,పీలేరు నియోజకవర్గ నాయకులు నక్క గోపాలకృష్ణ,కలప రవి,తంబళ్లపల్లి నాయకులు సద్దికూటి హరినాథ్,శెట్టి రాజేష్,జనసేన వీరమహిళలు సునీత,శోభ,భవ్య,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ అనంతరం కుటుంబాన్ని పరామర్శించిన పుత్తా నరసింహా రెడ్డి



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : చింతకొమ్మదిన్నె మండలం, బుగ్గలపల్లె పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన వెంగల్ రెడ్డి తల్లిగారికి ఇటీవల కాలు ఆపరేషన్ జరగగా, అదే కుటుంబానికి చెందిన కుమారుడు సాయి శ్రీనివాస్ రెడ్డికి అపెండిక్స్ ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహా రెడ్డి ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆపరేషన్ అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న పుత్తా నరసింహా రెడ్డి, వైద్యుల సూచనలను పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పుత్తా నరసింహా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## సంగటి తిమ్మాయపల్లె లో అగ్నిప్రమాదంరెండు గడ్డివాములు దగ్ధం

**- లక్ష రూపాయలు నష్టం - కన్నీళ్లు పెట్టుకున్న రైతు నరసింహులు**



దువ్వూరు,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సంగటి తిమ్మయపల్లె గ్రామంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక రైతుకు చెందిన రెండు గడ్డివాములు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. సంఘటితిమ్మాయపల్లి గ్రామానికి చెందిన రైతు మేడా చిన్న నరసింహులు పశువుల మేత కోసం రెండు భారీ గడ్డివాములను నిల్వ చేసుకున్నారు. అయితే, ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గడ్డివాములు వేగంగా తగలబడటం ప్రారంభించాయి. గమనించిన స్థానికులు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే గడ్డివాములు పూర్తిగా బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) మేర నష్టం వాటిల్లినట్లుగ్రామస్థులు తెలిపారు. బాధితుడు కన్నీరుమున్నీరవుతున్నారు. ఏడాది పొడవునా పశువుల మేత కోసం దాచుకున్న గడ్డి కళ్లముందే కాలిపోవడంతో ఆ రైతు కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది.నష్టపోయిన రైతును ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, ఆర్థిక సహాయం అందించి స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బద్వేలు నియోజకవర్గం లో టిడిపి జెండా ఎగరాలంటే సూర్య నారాయణరెడ్డి ఇంచార్జి బాధ్యతలు చేపట్టాలి



కలసపాడు:మేజర్ న్యూస్: రాష్ట్ర రాజధాని అమరావతి మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బద్వేలు నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు చంద్రగిరి ప్రహ్లాద రెడ్డి. బద్వేల్ నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు పడుతున్న ఇబ్బందులను, వారి మీద అక్రమ కేసులు పెట్టి వేదిస్తున్న విధానాన్ని వివరించడం జరిగింది.బద్వేలు లో తెలుగుదేశం పార్టీ బ్రతకాలంటే ప్రస్తుత బద్వేలు ఇంచార్జి ని తొలగించి బద్వేలు నియోజకవర్గం కు చెందిన సౌమ్యులు, టిడిపి కార్యకర్తలకు అండగా నిలుస్తున్న కడప జిల్లా డిసిసిబి చైర్మన్ సూర్య నారాయణ రెడ్డి గారిని బద్వేలు ఇంచార్జి గా నియమించాలని కోరడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సానుకూలంగా స్పందించారని బద్వేలు నియోజక వర్గానికి త్వరలో మంచి రోజులు రాబోతున్నాయి బద్వేలు నియోజక వర్గము లో టీడీపి జండా ఎగిరేందుకు పార్టీ స్పష్టంగా అన్ని ఏర్పాట్లు చేసిందని. తెలియ పరిచారు.కార్యకర్తలను గ్రామీణ ప్రాంతాలలో రాజకీయ నాయకులు కార్యకర్తలను సమన్వయ పరచి కార్యకర్తల ను ,పార్టీలో ప్రచారం లో సమావేశాల్లో ప్రాధాన్యత ఇచ్చే విధానాన్ని అమలు చేయాలని పార్టీ లో ప్రభుత్వం సంక్షేమ,అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారని వారు తెలిపారు.

## షేర్ మార్కెట్ ను తలపిస్తున్న టమోటా మార్కెట్



మైదుకూరు మేజర్ న్యూస్: కడప జిల్లా మైదుకూరులో టమోటా ధరలు విపరీతంగా పడిపోయాయి. పక్క జిల్లాల్లో 30 కేజీల టమోటాలు గంప 700 రూపాయల నుంచి 800 రూపాయలు ధర పలుకుతున్నాయి .మైదుకూరులో మాత్రం 250 రూపాయల నుంచి 300 రూపాయలు మాత్రమే పలుకుతుండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో అమ్ముకుంటున్న రైతులు.. రోజుకో రేటు ,గంటకు ఒక ధర చెబుతున్న వ్యాపారులు గత్యంతరం లేక అమ్ముకుంటున్న రైతులు.. అధిక స్థాయిలో టమోటాలు వస్తే ధర తగ్గించడం. .కావాల్సిన మేరకు రాకపోతే పెంచడం వంటి వి వ్యాపారులు చేస్తున్నారంటున్నా రైతులు.. టమోటా వ్యాపారులు సిండికేట్ అయి టమోటా రైతులను నిండ ముంచేస్తున్నారు అంటున్నారు రైతు సంఘాలు.. సిండికేట్ వ్యాపారుల చర్యలపై అధికారులు దృష్టి సాధించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్న రైతులు.

## సంక్రాంతి ఉత్సవ ఆహ్వాన పత్రిక పుస్తకాన్ని ఆవిష్కరించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా



మైదుకూరు మేజర్న్యూస్ : మైదుకూరు లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న మాధవరాయ ఆంజనేయ స్వామి వారి సంక్రాతి ఉత్సవ ఆహ్వాన పత్రిక పుస్తకాన్ని ఆవిష్కరించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. సంక్రాంతి ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారి ఉత్సవాలను ప్రారంభించాలని కోరిన ూ్రూ రాష్ట్ర కనీస వేతనాలు సలహా మండలి డైరెక్టర్ మరియు టీడీపీ పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, నాయకులు బెల్లం సుబ్బారాయుడు (బుజ్జి), బాల మునేయ్య, తిరుమలేష్. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను ఘనంగా సత్కరించిన నాయకులు. మైదుకూరు మాధవరాయ ఆంజనేయ స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలిపిన ఎమ్మెల్యే. సంక్రాంతి ఉత్సవాల్లో అనేక సంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, పార్వేట ,స్వామి వారి ఊరేగింపు ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపిన కమిటీ నిర్వాహకులు.

# నేడు యధావిధిగా (పీజీఆర్ఎస్) ప్రజాసమస్యల పరిష్కార వేదిక

**- అర్జీలపై సమాచారానికి కాల్ సెంటర్ నెంబర్ 1100ను సంప్రదించాలి**

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడి**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి,వాటిని పరిష్కరించేందుకు నేడు అనగా సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లితో పాటు గ్రామ,మండల,డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా మీకోసం.ఏపీ.జీఓవి.ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని,వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబరుని సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ,మండల,డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు.మండల,డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావాలని సూచించారు.

## బొమ్మన పౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



కడప మేజర్ న్యూస్ : కడప నగరం మున్సిపల్ గ్రౌండ్ ఇండోర్ స్టేడియంలో బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బొమ్మన ఫౌండేషన్ చైర్మన్ బొమ్మన సుబ్బారాయుడు ,బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపీ మార్కెట్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి ,బీజేపీ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి ,బాలకృష్ణ యాదవ్ , బీరం సుబ్బారెడ్డి, సతీ చంద్ర , ప్రవీణ్ కడప నగర కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి ఆంధ్ర స్పైస్ రెస్టారెంట్స్ అధినేత శ్రీకాంత్ రెడ్డి ,దీపక్ డెంటల్ అధినేత దీపక్ ,టిడిపి నాయకులు జ్ఞాపకా ఎంటర్ప్రైజెస్ అధినేత సంపత్, బిజెపి నాయకులు, బొమ్మనం ఫౌండేషన్ టీం సభ్యులతో కలిసి కార్యక్రమంలో విజయం సాధించిన మహిళలకు బహుమతులు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

## జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరిని కలిసిన రైల్వే కోడూరు జనసేన సీనియర్ నేతలు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : విజయవాడ మంగళగిరిలో ఇటీవల నూతనంగా ఎన్నికైన జనసేన పార్టీ కార్యదర్శి రామ్ తాళ్లూరి గారిని మర్యాదపురం గా కలవడం జరిగింది.నియామకం పట్ల శుభాకాంక్షలు తెలియజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సీనియర్ నాయకులకు వీర మహిళలకు తగిన గుర్తింపు... గౌరవం ఉంటుందని ఆయన హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మర్రి రెడ్డి ప్రసాద్, గంధం శెట్టి దినకర బాబు, ఉత్తరాది శివకుమార్, అంకి శెట్టి మని, నగిరిపాటి మహేష్, గిరిధర్ ఉన్నారు.

# వీరోచితంగా పోరాడిన వడ్డే ఓబన్న ఆశయాలు స్ఫూర్తిగా తీసుకుందాం



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : బ్రిటీష్ వారిపై వీరోచితంగా పోరాడి అమరుడైన వడ్డే ఓబన్న పోరాటం యావత్తు తెలుగుజాతి గర్వించదగ్గదని ఏ.ఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు అని కొనియాడారు. బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపి వీర మరణం పొందిన వడేఅబ్రశ్రీ ఓబన్న జీవితం ఆదర్శనీయమని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు శివరాముడు, శ్రీశైల రెడ్డి, సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న 219వ జయంతి




ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: లోకసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ ఫౌండర్ మరియు నేషనల్ చైర్మన్ జి.పి.నరసింహులు ఆదేశాల మేరకు లోకసమస్త హ్యూమన్ రైట్స్ రాయలసీమ జిల్లాల చైర్మన్ సి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో రేనాటి వీరుడు, స్వాతంత్ర సమర యోధులు వడ్డే ఓబన్న 219వ జయంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ హవాల్దార్లు దస్తగిరి, రూపేష్ కుమార్ రెడ్డి, మాజీ సుబేదార్లు నెల్సన్, బాలదస్తగిరి మాట్లాడుతూ భారతదేశ ప్రజలు బ్రిటీష్ పాలకుల కబంధ హస్తాలలో చిక్కుకొని ఉన్న సమయంలో ఎంతోమంది త్యాగశాలులు, ధైర్యవంతులు, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటాలు చేసి తద్వారా భారతదేశమునకు స్వాతంత్రం తెచ్చిపెట్టిన వారిని ఎల్లవేళలా గుర్తు చేసుకుంటూ వారి జయంతి కార్యక్రమాలు నిర్వహించుకోవడం మన బాధ్యత అని తెలిపారు. నంద్యాల జిల్లా సంజామల గడ్డపై 1807, జనవరి 11న వడ్డె సుబ్బయ్య,సుబ్బమ్మ దంపతులకు జన్మించిన వడ్డే ఓబన్న చిన్నప్పటి నుండి దేశభక్తి అలవర్చుకొని, స్వాతంత్ర సమరంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అనుచరుడిగా, సర్వ సైన్యాధ్యక్షుడిగా, గెరిల్లా యుద్ధ పోరాట వీరుడిగా స్వాతంత్ర పోరాటంలో ఆయన పాత్ర మరువరానిది అని తెలిపారు. ప్రభుత్వం వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమం రాష్ట్ర పండుగగా నిర్వహించడం అనేది గర్వించదగ్గ విషయం అని, అందులో భాగంగా లోకా సమస్త హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకసమస్త హ్యూమన్ రైట్స్ రాయలసీమ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గురుదేవ్ రామిరెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ పోసా సత్యనారాయణ, ప్రొద్దుటూరు జనరల్ సెక్రటరీ శ్రీధర్, ఈసీ మెంబర్లు కుమార్, ఎల్లయ్య, యూత్ సెక్రటరీ వరప్రసాద్, జాయింట్ సెక్రటరీ మహ్మద్ రఫీ, రాజుపాలెం మండల కార్యదర్శి ముల్లా అస్మద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు స్వామి వివేకానందుడి జయంతి



కాశినాయన : మేజర్ న్యూస్...మండలంలోని ఓబులాపురం గ్రామం సమీపంలో సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలో నేడు స్వామి వివేకానందుడి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి తెలిపారు. మధ్యాహ్నం పోరుమామిళ్ల బస్టాండ్ సందు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానందుడి భక్తులు, స్వచ్ఛంద సేవకులు, ప్రజలు విరివిగా పాల్గొనాలని ఆయన కోరారు.

# కోడి పందాలు బరులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్**



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా కడప జిల్లాలో జూదం, కోడి పందాలు మరియు గుండాట తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కోడిపందేలు, జూదం జరిగే అవకాశమున్న అనుమానిత ప్రాంతాల్లో అత్యాధునిక డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంచడం జరుగుతుందని, వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడం తప్పదని ఎస్.పి తెలిపారు.జూదం, కోడి పందేలు, గుండాట, అక్రమ మద్య విక్రయాలు, మద్యం అక్రమ రవాణా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పైన కఠినంగా వ్యవహరించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కోడి పందేల బరులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో గల పోలీసు అధికారులు, సిబ్బంది జూదం, కోడి పందాలు చట్టరీత్యా నిషేధం అని తెలియజేస్తూ అటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. కోడి పందేల నిర్వహణ వేదికలకు ఎవరైనా తోటలు, స్థలాలు ఇస్తే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్.పి హెచ్చరించారు. జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా కోడి పందేలు జరుగుతున్నా, జరిగే వీలున్నా వెంటనే డయల్ – 112 కు ఫోన్ చేస్తే తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. మండల స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగా గుర్తించి తనిఖీలు, దాడులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ఉన్న పోలీసు అధికారుల కు దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని ఎస్.పి తెలిపారు.

# దువ్వూరు మండలంలో సంక్రాంతి శోభ...

**- రైతులకు పంట దిగుబడి లేక సందడి లేని సంక్రాతి**



దువ్వూరు, మేజర్ న్యూస్: భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే అతి ముఖ్యమైన పండుగ సంక్రాంతి. ఉగాది, దసరా, దీపావళి వంటి పండుగల మధ్య సంక్రాంతికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ముఖ్యంగా ఇది రైతుల జీవితంతో ముడిపడి ఉన్న పండుగ కావడంతో "పెద్ద పండుగ"గా పిలుస్తారు. నెలల తరబడి శ్రమించిన రైతులకు పంట చేతికి వచ్చే సమయం కావడంతో ఆనందం, సంతృప్తి వెల్లివిరుస్తాయి. ప్రకృతికి, సూర్యుడికి, భూమికి కృతజ్ఞతలు తెలుపుకునే పండుగగా కూడా సంక్రాంతి భావిస్తారు. గ్రామీణ జీవనశైలి, కుటుంబ బంధాలు, సంప్రదాయాలు అన్నీ ఈ పండుగలో ప్రతిబింబిస్తాయి.

సంక్రాంతి సౌరభాన్ని అనుసరించి జరుపుకునే పండుగ. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే రోజును మకర సంక్రమణం అంటారు. ఆ రోజునే సంక్రాంతి పండుగగా జరుపుకుంటారు.ఆ రోజు నుంచే ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుందని శాస్త్రాలు చెబుతాయి. సూర్యుడి గమనంతో మన జీవన విధానం ముడిపడి ఉందని ఈ పండుగ గుర్తు చేస్తుంది. ఖగోళ శాస్త్రంతో మతాచారాలు కలిసిన అరుదైన పండుగగా సంక్రాంతి నిలుస్తుంది. ఈ మార్పు మన జీవితాల్లో కూడా సానుకూలత తీసుకురావాలని ప్రజలు విశ్వసిస్తారు. సంక్రాంతికి ముందు వచ్చే ధనుర్మాసానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఈ మాసంలో మహిళలు వేకువజామునే లేచి ఇళ్ల ముందర కళ్ళాపి చల్లి శుభ్రం చేస్తారు. ఆవు పేడతో గొబ్బిళ్లు తయారు చేసి, బంతిపూలు వంటి పువ్వులతో అలంకరిస్తారు. రంగురంగుల ముగ్గులు ఇంటి ముందర వేయడం ద్వారా శుభం, ఐశ్వర్యం రావాలని కోరుకుంటారు. ఈ సంప్రదాయాలు ప్రకృతితో మన అనుబంధాన్ని చాటుతాయి. గ్రామాల్లో ఈ రోజుల్లో ఒక ప్రత్యేకమైన ప్రశాంతత, పవిత్రత కనిపిస్తుంది.

సంక్రాంతి మూడు రోజుల పండుగగా జరుపుకుంటారు. మొదటి రోజు భోగి. ఈ రోజున వేకువనే లేచి భోగిమంటలు వేస్తారు. పనికిరాని పాత వస్తువులను మంటల్లో వేసి పాతదాన్ని వదిలి కొత్త జీవితానికి సిద్ధమవుతారు. భోగి రోజు తలస్నానాలు చేసి దేవుడికి పులగం నైవేద్యంగా పెడతారు. సాయంత్రం చిన్న పిల్లలకు భోగిపళ్ళు పోస్తారు. పెద్దల ఆశీర్వాదాలతో పిల్లలు ఆరోగ్యంగా, దీర్ఘాయుష్మంతులుగా ఉండాలని ఆకాంక్షిస్తారు. రెండవ రోజు మకర సంక్రాంతి అసలు పండుగ రోజు. ఈ రోజు తల్లిదండ్రులకు, పెద్దలకు తర్పణాలు విడిచి వారి ఋణం తీర్చుకుంటారు. ఇంట్లో పరమాన్నం, గారెలు, బొబ్బట్లు, అరిసెలు వంటి రకరకాల పిండివంటలు తయారు చేస్తారు. కొత్త పంటతో చేసిన వంటకాలను దేవుడికి నైవేద్యంగా పెట్టి కుటుంబ సభ్యులతో కలిసి భుజిస్తారు. కొత్త బట్టలు ధరించడం, బంధుమిత్రులను కలవడం ఈ రోజు ప్రత్యేకత.పిల్లలు గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందంగా కాలక్షేపం చేస్తారు. మూడవ రోజు కనుమ పండుగ. ఈ రోజు పశువులకు ప్రత్యేక గౌరవం ఇస్తారు. వ్యవసాయానికి సహకరించే ఎద్దులు, ఆవులను అలంకరించి పూజలు చేస్తారు. గ్రామాల్లో గంగిరెద్దులు, హరిదాసులు, జంగమదేవరలతో సందడి కనిపిస్తుంది. జానపద కళలు, ఆటపాటలు ఈ రోజుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. మొత్తం జనవరి నెల అంతా పండుగ వాతావరణం కొనసాగుతుంది. కుటుంబ ఐక్యతను పెంపొందించే, సంస్కృతిని తరతరాలకు అందించే పండుగగా సంక్రాంతి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచింది. అయితే ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ మండలంలో సరిగా పండకపోవడంతో, చాలామంది రైతులకు పంటకు పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో సంక్రాంతి పండగ సందడిగా లేదని రైతులు తెలుపుతున్నారు.

# సంక్రాంతి పండగకు ఊరెళ్తున్నారా.. జరభద్రం..!

**చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి సూచనలు**



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప నగరంలోని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరూ సంక్రాంతి పండుగ ఆనందంగా జరుపుకోవాలని ఊరు వెళ్తున్నప్పుడు తప్పకుండా పోలీసుల సూచనలు పాటించాలని చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుటుంబ సభ్యులందరూ పల్లెలకు వెళ్లి పండుగ ఆనందంగా జరుపుకోవాలంటే పట్టణ ప్రాంతాల్లోని తమ ఇళ్ల వద్ద కొన్ని భద్రతాపరమైన కొన్ని సూచనలు తప్పక పాటించాలని ఎస్సై పేర్కొన్నారు. తమ ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం,ఊర్లకు వెళ్తున్నప్పుడు పక్కింటి వారిని ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి.ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది. సిసి కెమెరాలను ఇంటర్నెట్ కు అనుసంధానం చేస్తే, మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుంది.

ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్, ఇతర అధికారుల నెంబర్లు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలి.

అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100/112 డయల్ కు గాని సంబంధిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి.సుదూర ప్రాంతాలకు వెళుతున్నట్లైతే, సమీప పోలీసు స్టేషన్లలో సమాచారం, మీ ఫోన్ నంబర్స్ ఇచ్చి వెళ్లాలని, తద్వారా ఎలాంటి విపత్కర పరిస్థితులలో నైనా గుర్తించడానికి వీలుగా ఉంటుందని ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ముందుగా చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు, వ్యాపారస్తులకు, రాజకీయ నాయకులకు, రైతులకు, విద్యార్థిని విద్యార్థులకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి తెలిపారు. కుటుంబ సభ్యులందరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## కృపాకాలనీ చర్చి వార్షికోత్సవ పోస్టర్లు ఆవిష్కరణ



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని 48 డివిజన్ కృపా కాలనీ, బుడగ జంగం కాలనీ నందు గత 16 సంవత్సరాలుగా విశేష ఆధ్యాత్మిక, సామాజిక సేవలు అందిస్తున్న పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ లు స్వచ్ఛందంగా నిర్మించిన 'న్యూ నేటివ్ కృపా ప్రార్థన మందిరం' ఏడాది పూర్తయిన సందర్భంగా, మొదటి వార్షికోత్సవ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పోస్టర్లను ఆదివారం సంఘ విశ్వాసులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ మహేష్ మాట్లాడుతూ.. పట్టణంలోని 48 డివిజన్ కృపా కాలనీలో జనవరి 13 ఉదయం 9 గంటలకు జరిగే ఈ మొదటి వార్షికోత్సవానికి పట్టణంలోని దైవజనులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ యంత్రాంగం, ప్రముఖులు విశ్వాసులు, భక్తులు హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ వేడుకలో నూతన సీయోను మందిర అధ్యక్షులైన దైవజనులు కె.జె.ఎస్.బాబురావు వాక్యోపదేశం చేయనున్నారు. అదే విధంగా ప్రజలందరి క్షేమం, శాంతి సౌభాగ్యం కొరకు వచ్చిన దైవ జనులందరిచేత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ ఆత్మీయ దైవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ విచ్చేసి దైవ ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పి.రవితేజ, నరసయ్య, దూపం పుల్లయ్య, రోజా, కీర్తన, అగస్టిన్, రమణమ్మ, సరళా, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల బస్టాండ్ లో ఘనంగా ఏపీఎస్ఆర్టీసీ 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఏపీఎస్ఆర్టీసీ ఫౌండేషన్ డే సందర్భంగా సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దివ్యాంగులకు దుస్తుల వితరణ.**

**మహిళలకు ఉచిత ప్రయాణం- ఆర్టీసీ సంస్థ ఔదార్యం డిపోమేనేజర్ ప్రేమ్ కుమార్**



**పులివెందుల మేజర్‌న్యూస్:** ప్రపంచంలోనే ప్రభుత్వ రంగంలో నడుస్తున్న అతిపెద్ద రోడ్డు రవాణాసంస్థగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో పేరు నమోదుచేసుకున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థను ప్రజలు ఆదరించాలని, ఉద్యోగులు కష్టపడి పనిచేసి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, తద్వారా రాబోయే తరాలకు, నూతన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా , ప్రతి ఉద్యోగ, కార్మిక సోదరుడు శక్తివంచన లేకుండా కృషి చేయాలని, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత రవాణా సదుపాయమే కాకుండా, ముఖ్యమంత్రి ఆదేశాలతో త్వరలో దివ్యాంగులకు కూడా ఉచిత రవాణా సౌకర్యం కల్పించబోతున్నామని, ఏపీఎస్ఆర్టీసీ పులివెందుల డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. ఏపీఎస్ఆర్టీసీ 68వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆర్టీసీ మాజీ ఉద్యోగి, ప్రముఖ వ్యాపారవేత్త సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిపో మేనేజర్, సహఉద్యోగులతో కలిసి సంస్థ ఫౌండేషన్ డే కేక్ కట్ చేసి కార్మికులకు, దివ్యాంగులకు అందించారు. అనంతరం సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమకూర్చిన దుస్తులను వికలాంగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ, 1932లో నిజాం రాష్ట్ర రైల్వే రోడ్డురవాణా సంస్థగా కేవలం మూడు డిపోలు, 27 బస్సులు, 166 మంది కార్మికులతో ప్రారంభమైన ఆర్టీసీ ప్రస్థానం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావంతో 1958 జనవరి 11న ఏపీఎస్ఆర్టీసీ గా రూపాంతరం చెంది, దినదినాభివృద్ధి చెందుతూ, నేడు 11 వేలకు పైగా బస్సులతో, 55 వేల మందికి పైగా సిబ్బందితో , 128 డిపో లతో, 12 రీజియన్లు, 4 జోన్లతో, రోజుకు 72 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తూ, సగటున రోజుకు 44 లక్షల కిలోమీటర్లు ప్రయాణిస్తూ, రోజుకు 1 కోటి, 84లక్షల ఆదాయం సంపాదిస్తూ, ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్న మాతృసంస్థను మనందరం కాపాడుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ మేనేజర్ కుళ్లాయప్ప, ఆర్టీసీ ఉద్యోగ నాయకులు పిఎస్ఎన్ రావు, రామచంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బిరుసు ప్రతాప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

# 18న ఖమ్మంలో బహిరంగ సభ విజయవంతం చేద్దాం

**సిపిఐ నూరు వసంతాల ముగింపు సభను జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేసిన సిపిఐ నాయకులు**



కలసపాడు, మేజర్‌న్యూస్: సిపిఐ కి వందేళ్ళ ప్రస్థానం శత వసంతాల వేడుకల కోసం ప్రతి ప్రతి పార్టీ సభ్యుడు సైనికుల పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, బాలు, ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ లు పార్టీ సభ్యులు, ప్రజాసంఘాల సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్లో ఆనాటి నుండి ఈనాటి వరకు ఓట్లు ,సీట్లు, లేకపోయినా ప్రజల పక్షాన నిల బడి పోరాటం చేసిన పార్టీ సిపిఐ అన్నారు . పేదవాడికి భూమికోసం, ఇంటి స్థలం కోసం, త్రాగునీరు, డ్రైనేజీ, రేషన్ కార్డు, ఉపాధి కార్డ్, బిల్డింగ్ కావాలన్న, పింఛన్లు ఏ సమస్య ఉన్నా మండలం లో మొదటగా అడిగేది ,ప్రశ్నించేది కమ్యూనిస్టు పార్టీ అని మండల ప్రజానీకం గుర్తించాలన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని, చట్టాల్లో మార్పులు చేస్తూ, శ్రమజీవులకు కష్టజీవులకు, కార్మికులకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు.కార్మిక చట్టాల సవరణల ద్వారా కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చే విధానాలు అవలంబిస్తుందని అన్నారు. పేద ప్రజలు, శ్రమజీవుల హక్కుల పరిరక్షణ సిపిఐ నిరంతరం పోరాడుతుందని అన్నారు.పేద, బడుగు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న అన్యాయాలపై సీపీఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానికి ముందు,తర్వాత కూడా భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా రైతాంగ ఉద్యమాలు, కార్మిక పోరాటాలు నిర్వహించిన ఘనత సిపిఐ కి దక్కుతోందని అన్నారు. జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పివి రమణ, సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్, మండల సహాయ కార్యదర్శి నారాయణ, చిన్నప్ప, ఆదిలక్ష్మి, రాయప్ప, అధిక సంఖ్యలో పార్టీ సభ్యులు పాల్గొన్నారు

## సచివాలయ ఉద్యోగులను ఇంటి పన్ను వసూలు చేయమని ఒత్తిడి చేయడం తగదు

**యునైటెడ్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్టేటి సిద్దేశ్వర రెడ్డి**



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం లో కుటుంబ సమగ్ర సర్వే, డిపార్ట్మెంట్ విధులు, బూత్ లెవెల్ అధికారి గా విధులతో సతమతమవుతున్న సచివాలయ ఉద్యోగులను ఇంటి పన్ను వసూలు చేయాలని, లేని పక్షంలో జీతాలు నిలుపుదల చేస్తామని మండల అధికారులు పంచాయతీ సెక్రటరీ ద్వారా వాట్సాప్ గ్రూపులో సందేశాలు పంపడం సచివాలయ సిబ్బంది ని మానసికంగా వేదించడమే అని యునైటెడ్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేశ్వర రెడ్డి ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్బంగా సిద్దేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పన్ను వసూలు విషయం లో పారదర్శకత ఉండేలా డిజిటల్ పేమెంట్ ద్వారా చెల్లించే విధానం తీసుకోని వచ్చింది.కానీ కలసపాడు మండలంలోని ఒక సచివాలయ పరిధిలో ఏకంగా పెన్షన్ పంపిణీ సమయంలో సచివాలయ ఉద్యోగుల తో ఇంటి పన్ను వసూలు చేపించారు. ప్రజలు స్వచ్ఛందంగా ఇంటి పన్ను ఇస్తే తప్పు లేదు కానీ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ సిబ్బంది పనితీరు పై ఐ వి ఆర్ యస్ కాల్స్ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకొంటున్న ప్రస్తుత తరుణంలో పెన్షన్ పంపిణీ చేసే సమయంలో ఇంటి పన్ను తీసుకోవడం వలన సచివాలయ ఉద్యోగులకు వ్యతిరేకంగా తప్పుడు సమాచారం రాష్ట్ర ప్రభుత్వం నకు అందుతుంది. పంచాయతీ పరిధిలో ఏదయినా సమస్య పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్ ద్వారా పరిస్కారం కాకపోతే ఇంటి పన్ను వసూలు చేసిన సచివాలయ సిబ్బంది ని ప్రజలు ప్రశ్నించే అవకాశం లేకపోలేదు. మండల అధికారులు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి పన్ను వసూలు చేసే విషయంలో ఆలోచన చేయమని కోరుకుంటున్నాము.అదేవిధంగా పెన్షన్ పొందుతూ చనిపోయిన భర్త స్థానంలో భార్య కు వితంతు పెన్షన్‌ను మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి జాప్యం లేకుండా తదుపరి నెల వచ్చేలా ఉత్తర్వులు జారీ చేసింది.సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ లాగిన్‌లో వితంతువు పెన్షన్ కి సంబంధించి భర్త మరణ ధ్రువీకరణ పత్రం తో ఆన్ లైన్ లో సబ్మిట్ చేసిన తర్వాత ఎంపీడీఓ లాగిన్‌లో అప్రూవల్‌కి వెళుతుంది.తప్పనిసరి కాకున్నా సంబంధించిన డాకుమెంట్స్ ఎంపీడీఓ కార్యాలయంకి తీసుకొని రావాలని లేదంటే పెన్షన్‌ను పెండింగ్‌లో ఉంటుందని ప్రత్యేక సర్కులర్ జారీ చేసి,అటు సర్వేల తో పాటు వివిధ రకాల పనులను ఒకే సమయంలో నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బందిని మండల కార్యాలయంనకు తిప్పుతూ ఇబ్బంది పెడుతున్నారు.కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలు లేదా వ్యక్తిగత పనుల వలన సచివాలయ సిబ్బంది ఒకటి లేదా రెండు రోజుల సాధారణ సెలవు కు పంచాయతీ సెక్రటరీ అనుమతి తీసుకొని వెళితే సరిపోతుంది. కానీ కలసపాడు మండలం లో సాధారణ సెలవు కు కూడా ఎంపీడీఓ కార్యాలయంకు ప్రదక్షిణ చేయాల్సిందే అని సచివాలయ సిబ్బంది వాపోతున్నారు. వివిధ సర్వే లతో ఫీల్డ్ లెవెల్ లో మానసిక ఒత్తిడి కి గురి అవుతున్న సచివాలయ ఉద్యోగుల పట్ల మండల అధికారులు మానవత్వం తో వ్యవహరించి, ఉద్యోగుల సంక్షేమం ను కాపాడాలని యూనియన్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఎంప్లాయిమెంట్ అసోసియేన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్టేటి సిద్దేశ్వర రెడ్డి తెలియజేశారు

## బంధం లేని బాటలో దేవుళ్లై నిలిచిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** స్థానిక చింత కాంపౌండ్ నందు మలయత పద్మనాభం అనే వృద్ధుడు అనారోగ్యం చేత మరణించగ అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్, సుబహన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, కృప ఆగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు కిరణ్ కుమార్, సుమన్ బాబు మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన దాతలు ఎవరైనా ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు 82972 53484, 9182244150.

## ఘనంగా పూర్వక విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**34ఏళ్ల తర్వాత ఒక్కచోటికి పూర్వ విద్యార్థులు**



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** 1991-92 సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్న వారందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారందరూ యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని చిన్నానాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఆనాటి మధురస్మృతులు గుర్తు చేసుకున్నారు. పాత స్నేహితులు అందరూ ఒక్క సారిగా కలవడంతో తమ ఆనందాలకు అవధులు లేకుండా గడిపారు. పూర్వపు విద్యార్థులు తమకు విద్యను బోధించిన గురువులు మనోహర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నాగ భూషణం, చంద్ర ఓబులరెడ్డి, మైసూరయ్య, మధుసూదన్ రెడ్డి మంజుల పుల్లమ్మ సంగిరెడ్డి, వసుంధరమ్మ ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు 34ఏళ్ల అనంతరం కలుసుకొని ఆత్మీయత పంచుకున్నారు. అందరూ భోజనాలు ముగించుకుని పూర్వపు విద్యార్థుల జ్ఞాపకార్థం నాలుగు ఇనుప డోర్లను పాఠశాలకు బహూకరించారు. ఉదయం నుండి సాయంకాలం వరకు ఉల్లాసంగా గడిపిన పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ బరువెక్కిన హృదయాలతో తమ గమ్యస్థానాలకు బయలుదేరారు.

## సౌత్ ఏషియన్ గోల్ షాట్ బాల్ క్రీడాకారులను సన్మానించిన ఎమ్మెల్సీ



**పులివెందుల,మేజర్‌న్యూస్:** నేపాల్ వేదికగా గత డిసెంబర్ నెలలో నిర్వహించిన సౌత్ ఏషియన్ గోల్ షాట్ బాల్ ఛాంపియన్‌షిప్లో భారత జట్టు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం గెలుచుకుని దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఈ విజేతలైన భారత జట్టులో కడప జిల్లాకు చెందిన రాచవీటి తేజేంద్ర, తిరుపతి జిల్లాకు చెందిన రెడ్డిచర్ల దేవి ప్రియ పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పులివెందులలోని తన నివాసంలో క్రీడాకారులను ఆత్మీయంగా ఆహ్వానించి సన్మానించారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, దాదాపు ఏడు దేశాల జట్లతో పోటీపడి విజయం సాధించడం అత్యంత గర్వకారణమని, ఈ విజయంతో భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## కడప శిల్పారామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహణ




కడప రిమ్స్, మేజర్‌న్యూస్ :కడప శిల్పారామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మిస్స వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో మొత్తం 35 మంది మహిళలు పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి మహిళకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. పోటీల్లో కడప నగరానికి చెందిన అరుణకుమారి మొదటి బహుమతిగా రూ. 10,000 నగదు గెలుచుకోగా, ప్రొద్దుటూరుకు చెందిన సుమలతకు రెండవ బహుమతిగా రూ. 5,000, అదే పట్టణానికి చెందిన రమాదేవికి మూడవ బహుమతిగా రూ. 3,000 అందజేశారు. ఈ మూడు ప్రధాన బహుమతులను పోదార్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ విజయ్ మాధవి శర్మ విజేతలకు అందజేశారు. అదేవిధంగా మలబార్ గోల్డ్ వారి తరపున జావీణ్, ఇసాక్ బాషా చేతుల మీదుగా 10 మందికి ప్రోత్సాహక బహుమతులు అందించగా, మిగిలిన వారికి కాంటినెంటల్ కాఫీ వారి తరపున మౌలాలి బహుమతులు ప్రధానం చేశారు. ఈ ముగ్గుల పోటీలకు హేమలత, తనూజ నాయనిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం సాయంత్రం మిస్స మూవీస్ వారి సహకారంతో శిల్పారామంలోని సాంస్కృతిక కళావేదికపై కడప నగరానికి చెందిన కిషోర్ మాస్టర్, సుదేశ్ మాస్టర్‌ల నేతృత్వంలో తాగా పోరు శైలిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడి ప్రేక్షకులను అలరించాయి. ఈ మొత్తం కార్యక్రమాలు శిల్పారామం పరిపాలన అధికారి ఎస్. కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో సజావుగా నిర్వహించబడ్డాయి.



## కార్మిక హక్కులను కాలరాస్తున్న పాలక ప్రభుత్వాలు : ఏఐటీయూసీ




కమలాపురం, మేజర్‌న్యూస్ : కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను చట్టాలను హరించేందుకు కార్పొరేట్లకు మేలు చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని ఈ విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి తెలిపారు.ఆదివారం స్థానిక స్త్రీ శక్తి భవన్ యందు ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షురాలు రాణి అధ్యక్షతన ఏరియా జనరల్ బాడి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మికవర్గం దశాబ్దాలుగా అశేష త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కార్పొరేట్లకు తాకట్టు పెట్టి వారి ప్రయోజనాల కోసం పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జీ వేణుగోపాల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి బాదుల్లా, ఉపాధ్యక్షులు మంజుల చాంద్ భాష, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగేశ్వరావు లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మిక హక్కులు కాలరాస్తూ 29 కార్మిక చట్టాల స్థానంలో 4 లేబర్ కోడ్లు తీసుకొచ్చిందని కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని చంద్రబాబు కూటమి ప్రభుత్వం పనిగంటలు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేయడం దుర్మార్గమన్నారు. కార్మికులకు నష్టం చేసి యాజమాన్యాలకు లాభం చేకూర్చే విధంగా కార్మిక చట్టాలను మార్పు చేయడం రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు. కనీస వేతన చట్ట ప్రకారం ప్రతి ఐదేళ్లకు పెంచాల్సిన కనీస వేతనం పెంచడం మానేశాయని, ఇప్పటికి మూడుసార్లు పెరగాల్సిన జీతాన్ని కార్మికులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ అంగన్వాడీ ఆశ తదితర ప్రభుత్వ స్కీమ్ వర్కర్సు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యుటీ తదితర సౌకర్యాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య... ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు వీఆర్ఏలు, నాయకులు గంగా సురేష్.. అంగన్వాడీలు, ఆశ వర్కర్స్,మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద జయంతి నాడే జాతీయ యువజన దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటారు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దేశ నిర్మాణం, అభివృద్ధి , దేశం యొక్క పురోగతి దాని యువత సహకారంపై ఆధారపడి ఉంటుంది. దేశాభివృద్ధిలో యువశక్తి చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అటువంటి యువజన సమూహం యొక్క శక్తి , సామర్థ్యాన్ని ప్రపంచానికి మొదటిసారిగా తెలియజేసినది స్వామి వివేకానంద. యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమని భావించిన వివేకానంద తన ఆలోచనలు, ఆలోచనలతో యువతను ఏకం చేయాలన్నారు. మన భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 12 న జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటారు, ఈ గొప్ప వ్యక్తి యొక్క జన్మదినాన్ని , యువతకు స్ఫూర్తికి మూలం. ఈ ప్రత్యేకమైన రోజు చరిత్ర, ప్రాముఖ్యత గురించి తెలుసుకుందాం...

**జాతీయ యువజన దినోత్సవ చరిత్ర:**

ఒక దేశ అభివృద్ధి ఆ దేశ యువత జనాభాపై ఆధారపడి ఉంటుంది. అందు వల్ల యువతను సరైన మార్గంలో పయనించేలా చైతన్యవంతం చేసేందుకు సరైన మార్గనిర్దేశం చేయడం చాలా ముఖ్యం. ఈ లక్ష్యంతో, భారత ప్రభుత్వం 1984లో స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. దీని తరువాత, భారతదేశంలో మొదటిసారిగా 1985లో జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం స్వామి వివేకానంద జన్మదినమైన జనవరి 12న జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

**స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవం ఎందుకు జరుపుకుంటారు?**

స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవం ఎందుకు జరుపుకుంటారు? స్వామి వివేకానంద సిద్ధాంతాలు, ఆయన జీవన విధానం, ఆదర్శాలు మనందరికీ స్ఫూర్తిదాయకం. యువత ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని విశ్వసిస్తూ తన విలువైన ఆలోచనలు, స్ఫూర్తిదాయకమైన మాటలతో యువత ముందుకు సాగాలని సూచించారు. నేటికీ ఎంతో మంది వివేకానందుడి మాటల స్ఫూర్తి నీడలో నడుస్తున్నారు. ఆ విధంగా స్వామి వివేకానంద ఆశయాలను దేశంలోని యువతకు తెలియజేసి వారిని సన్మార్గంలో నడిపించాలనే లక్ష్యంతో ఈ మహనీయుని జయంతి రోజున జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటారు.

**జాతీయ యువజన దినోత్సవం యొక్క ప్రాముఖ్యత:**

జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకోవడం యొక్క ప్రధాన లక్ష్యం స్వామి వివేకానంద ఆలోచనలు, విలువలు , ఆదర్శాలను ప్రోత్సహించడం , ఆయన ఆలోచనల గురించి దేశంలోని యువతకు తెలియజేయడం , దేశ పురోగతికి దోహదపడేలా , యువతను ప్రేరేపించడం. స్వామి వివేకానంద ఆశయాలను, ఆలోచనలను ప్రదర్శిం చడం.ఈ రోజును ఎంతో ఉత్సాహంగా, వైభవంగా దేశ వ్యాప్తంగా అర్థవంతంగా జరుపుకుంటారు. ఈ ప్రత్యేక రోజున దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. విద్యార్థులకు ప్రసంగం, యువజన సదస్సులు, సెమినార్లు సహా అనేక పోటీలు కూడా నిర్వహిస్తారు. అంతే కాకుండా,బాధ్యతాయుతమైన పౌరులుగా తమ హక్కులను వినియోగించుకునేలా యువతకు అవగాహన కల్పించేందుకు వివిధ ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.

**స్వామి వివేకానంద**

స్వామీ వివేకానంద 1863 జవవరి 12 న జన్మించాడు. రామకృష్ణ పరమ హంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు. హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు. భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. గురువు గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడు. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే. తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ మత జాతర (పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్) లో 1893 లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. తిరిగి భారతదేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ముప్పై తొమ్మిధి ఏళ్ళ వయసు లోనే మరణించాడు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మ దినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించింది.

## దొంగను అరెస్టు చేసిన పోలీసులు

కడప క్రైమ్ , మేజర్‌న్యూస్ : కడప నగరంలోని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిల్ దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని ఆదివారం చిన్న చౌక్ పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

ఆయన వివరాల మేరకు కడప నగరంలోని పాతబైపాస్ రోడ్డు లోని జీకే సన్స్ ఆయిల్ స్టోర్ షట్టర్ పగలగొట్టి దొంగతనానికి పాల్పడి, శంకరాపురంలో మోటార్ సైకిల్ దొంగతనానికి పాల్పడిన వ్యక్తి గతంలో సుమారు 25 కేసులలో ముద్దాయిగా ఉన్న కడప మాసాపేట ప్రాంతానికి చెందిన చెందిన షేక్ పర్వాన్, తండ్రి లేట్ రెహమాన్ అను అతనిని సి సి కెమెరాలు తమ సిబ్బంది సహాయంతో పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

అతని వద్ద నుండి 6000 రూపాయలు నగదు మరియు ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనపరచుకొని రిమాండ్ తరలించడమైనది పేర్కొన్నారు.